ఓం పద్మహస్తాయై నమః
ఓం పద్మాక్ష్యై నమః
ఓం పద్మసుందర్యై నమః
ఓం పద్మోద్భవాయై నమః
ఓం పద్మముఖ్యై నమః
ఓం పద్మనాభప్రియాయై నమః
ఓం రమాయై నమః
ఓం పద్మమాలాధరాయై నమః
ఓం దేవ్యై నమః 50
ఓం పద్మిన్యై నమః
ఓం పద్మగంధిన్యై నమః
ఓం పుణ్యగంధాయై నమః
ఓం సుప్రసన్నాయై నమః
ఓం ప్రసాదాభిముఖ్యై నమః
ఓం ప్రభాయై నమః
ఓం చంద్రవదనాయై నమః
ఓం చంద్రాయై నమః
ఓం చంద్రసహోదర్యై నమః
ఓం చతుర్భుజాయై నమః60
ఓం చంద్రరూపాయై నమః
ఓం ఇందిరాయై నమః
ఓం ఇందుశీతలాయై నమః
ఓం ఆహ్లోదజనన్యై నమః
ఓం పుష్ట్యై నమః
ఓం శివాయై నమః
ఓం శివకర్యై నమః
ఓం సత్యై నమః
ఓం విమలాయై నమః
ఓం విశ్వజనన్యై నమః 70
ఓం పుష్ట్యై నమః
ఓం దారిద్ర్యనాశిన్యై నమః
ఓం ప్రీతిపుష్కరిణ్యై నమః
ఓం శాంతాయై నమః
ఓం శుక్లమాల్యాంబరాయై నమః
ఓం శ్రియై నమః
ఓం భాస్కర్యై నమః
ఓం బిల్వనిలయాయై నమః
ఓం వరారోహాయై నమః
ఓం యశస్విన్యై నమః 80
ఓం వసుంధరాయై నమః
ఓం ఉదారాంగాయై నమః
ఓం హరిణ్యై నమః
ఓం హేమమాలిన్యై నమః
ఓం ధనధాన్యకర్యై నమః
ఓం సిద్ధ్యై నమః
ఓం స్త్రైణసౌమ్యాయై నమః
ఓం శుభప్రదాయై నమః
ఓం నృపవేశ్మగతానందాయై నమః
ఓం వరలక్ష్మ్యై నమః 90
ఓం వసుప్రదాయై నమః
ఓం శుభాయై నమః
ఓం హిరణ్యప్రాకారాయై నమః
ఓం సముద్రతనయాయై నమః
ఓం జయాయై నమః
ఓం మంగళాదేవ్యై నమః
ఓం విష్ణువక్షస్థలస్థితాయై నమః
ఓం విష్ణుపత్న్యై నమః
ఓం ప్రసన్నాక్ష్యై నమః
ఓం నారాయణసమాశ్రితాయై నమః 100
ఓం దారిద్ర్యధ్వంసిన్యై నమః
ఓం దేవ్యై నమః
ఓం సర్వోపద్రవవారిణ్యై నమః
ఓం నవదుర్గాయై నమః
ఓం మహాకాళ్యై నమః
ఓం బ్రహ్మవిష్ణు శివాత్మికాయై నమః
ఓం త్రికాలజ్ఞాన సంపన్నాయై నమః
ఓం భువనేశ్వర్యై నమః 108

అష్టోత్తర శతనామ పూజాం సమర్పయామి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ధూపం : దశాంగం గుగ్గులోపేతం సుగంధంచ మనోహరం
ధూపం దాస్యామి దేవేశి వరలక్ష్మి గృహాణ తం
ధూపం సమర్పయామి.

దీపం : ఘృతాక్తవర్తి సంయుక్త మంధకార వినాశకం
దీపం దాస్యామి తే దేవి గృహాణ ముదితా భవ.
దీపం సమర్పయామి.

నైవేద్యం : నైవేద్యం షడ్రసోపేతం దధిమధ్వాజ్య సంయుతం
నానాభక్ష్యఫలోపేతం గృహాణ హరివల్లభే.
నైవేద్యం సమర్పయామి.

పానీయం : ఘనసారసుగంధేన మిశ్రితం పుష్పవాసితం,
పానీయం గృహ్యతాం దేవి శీతలం సుమనోహరం.
పానీయం సమర్పయామి.

తాంబూలం : పూగీఫలసమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం,
కర్పూరచూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం.
తాంబూలం సమర్పయామి.

నీరాజనం : నీరాజనం సమానీతం కర్పూరేణ సమన్వితం,
తుభ్యం దాస్యా మ్యహం దేవి గృహ్యతాం విష్ణువల్లభే.
నీరాజనం సమర్పయామి.

మంత్రపుష్పం : పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే,
నారాయణప్రియే దేవి సుప్రీతో భవ సర్వదా.
మంత్రపుష్పం సమర్పయామి.

ప్రదక్షిణాన్ : యానికానిచ పాపాని జన్మాంతరకృతానిచ,
తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే.
ప్రదక్షిణం సమర్పయామి.

నమస్కారాన్ : నమస్త్రైలోక్య జనని నమస్తే విష్ణువల్లభే,
పాహిమాం భక్తవరదే వరలక్ష్మ్యై నమోనమః.
శ్రీవరలక్ష్మీ దేవతాయైనమః నమస్కారాన్ సమర్పయామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అథ తోరగ్రంథి పూజా

ఓం కమలాయై నమః ప్రథమగ్రంథిం పూజయామి
ఓం రమాయై నమః ద్వితీయగ్రంథిం పూజయామి
ఓం లోకమాత్రే నమః తృతీయగ్రంథిం పూజయామి
ఓం విశ్వజనన్యై నమః చతుర్థగ్రంథిం పూజయామి
ఓం మహాలక్ష్మ్యై నమః పంచమగ్రంథిం పూజయామి
ఓం క్షీరాబ్ధితనయాయై నమః షష్టమగ్రంథిం పూజయామి
ఓం విశ్వసాక్షిణ్యై నమః సప్తమగ్రంథిం పూజయామి
ఓం చంద్రసోదర్యై నమః అష్టమ గ్రంథిం పూజయామి
ఓం హరివల్లభాయై నమః నవమగ్రంథిం పూజయామి

తోరబంధన మంత్రం

బధ్నా మిదక్షిణేహస్తే నవసూత్రం శుభప్రదం,
పుత్రపౌత్రాభివృద్ధించ సౌభాగ్యం దేహి మే రమే.

(ఈ మంత్రం పఠిస్తూ తోరము కట్టుకోవలెను)

వాయనవిధిః

ఏవం సంపూజ్య కల్యాణీం వరలక్ష్మీం స్వశక్తితః,
దాతవ్యం ద్వాదశాపూపం వాయనం హి ద్విజాతయే.

వాయనదాన మంత్రః

ఇందిరాప్రతిగృహ్ణాతు ఇందిరా వై దదాతి చ,
ఇందిరా తారకోభాభ్యాం ఇందిరాయై నమో నమః

ఇతి పూజావిధానమ్ సంపూర్ణమ్.

అథ కథాప్రారంభః

కైలాస శిఖరే రమ్యే నానాగణనిషేవితే, మందార విటపీప్రాంతే నానామణి భూషితే. పాటలాశోకపున్నాగ ఖర్జూరవకుళాన్వితే, కుబేర వరుణేంద్రాది దిక్పాలైశ్చసమావృతే. నారదాగస్త్య వాల్మీకి పరాశరసమావృతే. రత్నపీఠే సుఖాసీనం శంకరం లోకశంకరం. పప్రచ్ఛ గౌరీ సంతుష్టా లోకానుగ్రహకామ్యయా.

గౌరీ ఉవాచ:-

భగవన్ సర్వలోకేశ సర్వభూత హితేరత, యద్రహస్యమిదంపుణ్యం తదాచక్ష్వ మమానఘ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఈశ్వర ఉవాచ:-

వ్రతానాముత్తమం నామ సర్వసౌభాగ్య కారణం, సర్వసంపత్ప్రదం శీఘ్రం పుత్రపౌత్ర ప్రవర్ధనం.
సౌమాంగల్యకరం దేవీ సర్వేప్సిత ప్రదాయినం అద్వితీయ మతిరమ్యంచ సర్వస్త్రీ విధాయినం
వరలక్ష్మీవ్రతం నామ వ్రతమస్తి మనోహరం, శుక్లేశ్రావణికే మాసే పూర్ణి మోపాంత్య భార్గవే,
యదాతు నారీ వర్తేత వ్రతే తస్యా: ఫలం శ్రుణు.

గౌరీ ఉవాచ:-

విధినా కేన కర్తవ్యం తత్ర కా నామ దేవతా, కయా చారాధితా పూర్వం సాభూత్సంతుష్టమానసా.

ఈశ్వర ఉవాచ:-

వరలక్ష్మి వ్రతం పుణ్యాం వక్ష్యామి శృణు పార్వతి, కుండినం నామ నగరం సర్వమండన మండితం.
హేమప్రాకారసంయుక్తం చామీకరగృహోజ్జ్వలం, తత్రాభూద్బ్రాహ్మణీ కాచిన్నామ్నా చారుమతీ శ్రుతా.
పతిభక్తిరతా సాధ్వీ శ్వశ్రూశ్వశురయోర్మతా, కళావతీ సా విదుషీ సతతం మంజుభాషిణీ.
తస్యా: ప్రసన్నచిత్తాయా లక్ష్మి స్స్వప్నగతా తదా, ఏహి కళ్యాణి భద్రం తే వరలక్ష్మి సమాగతా.
నభోమాసే పూర్ణిమాయాం నాతిక్రాంతే భృగోర్దినే, మత్పూజా తత్ర కర్తవ్యా వరం దాస్యామి కాంక్షితమ్.
ఇత్యుక్త్వా వరలక్ష్మీం సా తుష్టాచ పరయా ముదా, నమస్తే సర్వలోకానాం జనన్యై పుణ్యమూర్తయే
శరణ్యే త్రి జగద్వంద్యే విష్ణువక్ష: స్థలాలయే, త్వయావలోకిత స్సద్య స్స ధన్య స్సగుణాన్విత:.
సశ్లాఘ్య స్స కుటుంబీ చ సశూర స్సచపండిత:, జన్మాంతరసహస్రేషు కిం మయా సుకృతం కృతం.
అత స్త్వత్పాదయుగళం పశ్యామి హరివల్లభే, ఏవంస్తుత్వా సా కమలా ప్రాదా త్తస్యై బహూన్వరాన్.
తత శ్చారుమతీ సాధ్వీ స్వప్నా దుత్థాయ సంభ్రమాత్, తత్సర్వం కథయామాస బంధూనాం పురతస్తదా.
శ్రుత్వాతు బాంధవాస్సర్వే సాధు సాధ్వితి చాబ్రువన్, తథైవ కరవామేతి తదాగమన కాంక్షిణ:.
భాగ్యోదయేన సంప్రాప్తే వరలక్ష్మీదినే తథా, స్త్రియ: ప్రసన్నహృదయా నిర్మలా శ్చిత్రవాససా:.
నూతనై స్తండులై: పూర్ణే కుంభే చ పటవల్లభై:, సాయం చారుమతీముఖ్యాశ్చక్రు: పూజాం ప్రయత్నత:.
పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే, నారాయణప్రియే దేవీ సుప్రీతా భవసర్వదా.
ఇత్యాదిమంత్రై స్సకలై రుపచారాన్ యథాక్రమాత్, కృత్వాతు దక్షిణే హస్తే నవసూత్రం దధు: స్త్రియ:
హవిష్యం సఘృతం చైవ వరలక్ష్మ్యై ర్నివేదయా॰, గంధాదిభి రలంకృత్యా సుశీలం వృద్ధభూసురం.
తస్మై దత్వా వాయనం చ ద్వాదశాపూపసంయుతం, తతో దేవీ సమీపేతు హవిష్యం చక్రు రంగనా:
అథ లక్ష్మీప్రసాదేన ముక్తామాణిక్యభూషితా:, నూపురాక్రాంత చరణా మణికాంచనభూషణా:.
పుత్రపౌత్రై: పరివృతా ధనధాన్యసమృద్ధిభి:, అన్నదాన రతానిత్యం బంధుపోషణ తత్పరా.
స్వం స్వం సద్మ సమాజగ్ము ర్హస్త్యశ్వరథసంకులమ్, అన్యోన్యం కథయామాస శ్రుతం చారుమతీముఖాత్.
ఇదం సత్య మిదం సత్యం నరో భద్రాణి పశ్యతి, వయం చారుమతీ ముఖ్యా ఉపలబ్ధ మనోరథా.
పుణ్యా చారుమతీ ధన్యా భూయో భాగ్యవతీ చిరం. స్వయం యస్మై న్మహాలక్ష్మ్యాబోధితం హి వ్రతోత్తమమ్.
ఇతి చారుమతీం సాధ్వీం తుష్టువు స్త్రత్రయోషిత:, వరలక్ష్మీవ్రతం నామ తదాది భువి విశ్రుతం.
ఏతత్తే సర్వమాఖ్యాతం వ్రతానా ముత్తమంవ్రతం, య ఇదం శృణుయాద్వాపి శ్రావయేద్వా సమాహిత:.
ఏవం విధ సంపత్కర వ్రతకల్పకథాదిషు జీవీస్వామీ సన్నుత శ్రీ ప్రకటితమి దంసత్యం ॥

సిద్ధ్యంతి సర్వకార్యాణి వరలక్ష్మీ ప్రసాదత:.
ఇతి భవిష్యోత్తర పురాణే పార్వతీ పరమేశ్వర
సంవాదే వరలక్ష్మీ వ్రతకల్పకథా సంపూర్ణము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వరలక్ష్మీ వ్రతకథా ప్రారంభము

సూతపౌరాణికుండు శౌనకుడు మొదలగు మహర్షులంజూచి యిట్లనియె! మునివర్యులారా! స్త్రీలకు సకల సౌభాగ్యంబులు గలుగునట్టి ఒక వ్రతరాజంబును పరమేశ్వరుండు పార్వతీదేవికిం జెప్పె. దానిం జెప్పెద వినుండు.

ఒకప్పుడు కైలాసపర్వతమున వజ్ర విద్రుమ వైడూర్యాది మణి గణఖచితంబగు సింహాసనమునందు పరమేశ్వరుండు కూర్చుండి యుండ పార్వతీదేవి పరమేశ్వరునకు నమస్కరించి 'దేవా! లోకమున స్త్రీలు ఏవ్రతం బొనర్చిన సర్వసౌభాగ్యంబును, పుత్రపౌత్రాదులం గలిగి సుఖంబుగ నుందురో అట్టి వ్రతంబు నా కానతీయవలయు' ననిన నప్పరమేశ్వరుం డిట్లనియె!

"ఓ మనోహరీ! స్త్రీలకు పుత్రపౌత్రాది సంపత్తుల గలుగం జేసెడి వరలక్ష్మీ వ్రతంబను ఒక వ్రతంబు గలదు. ఆ వ్రతంబును శ్రావణ మాస శుక్లపక్ష పూర్ణిమకు ముందుగ వచ్చెడి శుక్రవారమునాడు చేయవలయు"ననిన పార్వతీదేవి యిట్లనియె -

"ఓ లోకారాధ్యా! నీ వానతిచ్చిన వరలక్ష్మీ వ్రతంబును ఎట్లు సేయవలయును? ఆ వ్రతమునకు విధియేమి? ఏ దేవతను పూజింపవలయును? పూర్వం బెవరిచే ఈ వ్రతం బాచరింపబడినది? వీని నెల్ల వివరంబుగా వచింపవలయు" నని ప్రార్థింప పరమేశ్వరుండు పార్వతీ దేవింగాంచి యిట్లనియె -

"ఓ కాత్యాయనీ! వరలక్ష్మీ వ్రతంబు సవిస్తారంబుగ జెప్పెద వినుము. మగధ దేశంబున కుండినంబను నొక పట్టణము కలదు. ఆ పట్టణము బంగారు ప్రాకారంబుల తోడను, బంగారు గోడలుగల ఇండ్లతోడను గూడి యుండును. అట్టి పట్టణమునందు చారుమతియను నొక బ్రాహ్మణ స్త్రీ గలదు. ఆ వనితామణి పెనిమిటిని దేవునితో సమానముగా దలంచి ప్రతి దినమును ఉదయంబున మేల్కాంచి స్నానంబుచేసి పుష్పంబులచే పెనిమిటిని పూజచేసిన పిదప అత్తమామలకు అనేక విధంబులైన యుపచారంబులం జేసి ఇంటిపనులం జేసికొని, గయ్యాళిగాక మితముగాను, ప్రియముగాను భాషించుచు నుండెను.

ఇట్లుండ ఆ మహాపతివ్రతయందు మహాలక్ష్మికి అనుగ్రహంబు గలిగి ఒకనాడు స్వప్నంబున ప్రసన్నయై "ఓ చారుమతీ! నేను వరలక్ష్మీదేవిని, నీయందు నాకు అనుగ్రహము గలిగి ప్రత్యక్షమైతిని. శ్రావణశుక్ల పూర్ణిమకు ముందుగా వచ్చెడి శుక్రవారము నాడు నన్ను సేవించినచో నీకు కోరిన వరముల నిచ్చెద"నని వచించిన చారుమతీదేవి స్వప్నములోనే వరలక్ష్మీ దేవికి ప్రదక్షిణ నమస్కారములు చేసి -

శ్లో॥ నమస్తే సర్వలోకానాం జనన్యై పుణ్యమూర్తయే,
శరణ్యే త్రిజగద్వంద్యే విష్ణు వక్షస్స్థలాలయే ॥

Sri Vidyabharathi Book Centre, Sringeri

 CC-O. In Public Domain. Digitized by eGangotri

- అని యనేక విధంబుల స్తోత్రముచేసి "ఓ జగజ్జననీ! నీ కటాక్షంబు గలిగెనేని జనులు ధన్యులుగను, విద్వాంసులుగను, సకల సంపన్నులుగను నయ్యెదరు. నేను నాజన్మాంతరమున చేసిన పుణ్య విశేషంబువలన మీ పాదదర్శనంబు నాకు గలిగెనని నమస్కరించెను.

మహాలక్ష్మి సంతోషంబు జెంది చారుమతికి అనేక వరంబులిచ్చి అంతర్ధానంబు నొందెను.

చారుమతి తక్షణంబున నిదుర మేల్కొని ఇంటికి నాల్గు ప్రక్కలం జూచి వరలక్ష్మీ దేవిని గానక "ఓహో! మనము కలగంటి" మని, ఆ స్వప్నవృత్తాంతమును పెనిమిటి - మామాగారు మొదలైనవారితో జెప్ప, వారు "ఈ స్వప్నము మిగుల నుత్తమమైనది. శ్రావణ మాసము వచ్చినతోడనే వరలక్ష్మీ వ్రతం బవశ్యముగ చేయవలసిన"దని చెప్పిరి.

పిమ్మట చారుమతీ దేవియును, స్వప్నంబును విన్న స్త్రీలును శ్రావణమాసము ఎప్పుడు వచ్చునాయని యెదురు చూచుచుండిరి. ఇట్లుండ వీరి భాగ్యోదయంబు వలన శ్రావణ మాస పూర్ణిమకు ముందుగ వచ్చెడి శుక్రవారము వచ్చెను. అంత చారుమతి మొదలగు స్త్రీలందరును 'ఈ దినంబేగదా వరలక్ష్మీదేవి చెప్పిన దినం'బని ఉదయంబుననే మేల్కాంచి స్నానముచేసి చిత్రవస్త్రంబులం గట్టుకొని చారుమతీదేవి గృహంబున నొక ప్రదేశమునందు గోమయంబుచే నలికి మంటపం బేర్పఱచి యందొక ఆసనంబు వైచి దానిపై బియ్యముపోసి కలశం బేర్పరచి యందు వరలక్ష్మీ దేవిని ఆవాహనము చేసి చారుమతి మొదలగు స్త్రీలందరు మిగుల భక్తియుక్తులై సాయంకాలమున -

శ్లో॥ పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే
నారాయణ ప్రియే దేవీ సుప్రీతా భవ సర్వదా ॥

-అను శ్లోకముచే ధ్యానావాహనాది షోడశోపచార పూజలంచేసి తొమ్మిది సూత్రములుగల తోరములను దక్షిణ హస్తముల గట్టుకొని వరలక్ష్మీ దేవికి నానావిధ భక్ష్యభోజ్యంబులును నివేదనముచేసి, ప్రదక్షిణము చేసిరి.

ఇట్లొక ప్రదక్షిణము చేయగా నా స్త్రీలకందరికి కాళ్లయందు ఘల్లుఘల్లుమను నొక శబ్దము కలిగెను. అంత కాళ్లం జూచుకొనిన గజ్జెలు మొదలగు నాభరణములు గలిగియుండ చారుమతి మొదలగు స్త్రీలందరును 'ఓహో! ఇవి వరలక్ష్మీదేవి కటాక్షము వలన గలిగినవి' అని పరమానందము నొంది మఱియొక ప్రదక్షిణము చేసిన హస్తములందు ధగద్ధగాయమానముగ మెరయుచుండు నవరత్న ఖచితములయిన కంకణములు మొదలగు నాభరణము లుండుటం గనిరి. ఇంక జెప్పనేల! మూడవ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ప్రదక్షిణము గావించినతోడనే ఆ స్త్రీలందరు సర్వభూషణ అలంకార భూషితలయిరి. చారుమతి మొదలగు ఆ స్త్రీల గృహములనెల్ల స్వర్ణమయములయి రథగజతురగ వాహనములతోడ నిండియుండెను.

అంత నా స్త్రీలం దోడ్కొని గృహములకు పోవుటకు వారివారి యిండ్లనుండి గుఱ్ఱములు, ఏనుగులు, రథములు, బండ్లును వరలక్ష్మీ దేవిని పూజించుచుండెడి స్థలమునకు వచ్చి నిలిచియుండెను.

పిదప చారుమతి మొదలగు స్త్రీలందరును తమకు కల్పోక్త ప్రకారముగ పూజ చేయించిన బ్రాహ్మణోత్తముని గంధపుష్పాక్షతలచే పూజించి పండ్రెండు కుడుములు, పాయస దానంబిచ్చి దక్షిణ తాంబూలముల నొసంగి నమస్కారము చేసి యా బ్రాహ్మణోత్తమునిచే నాశీర్వాదంబునొంది వరలక్ష్మీదేవికి నివేదనము చేసిన భక్ష్యాదులను బంధువులతోడ ఎల్లరును భుజించి, తమకొరకు వచ్చి కాచుకొనియున్న గుఱ్ఱములు, ఏనుగులు మొదలగు వాహనముల నెక్కి తమ తమ ఇండ్లకుం పోయిరి. అపుడు వారు ఒకరితో నొకరు 'ఆహా! చారుమతీదేవి భాగ్యం బేమని చెప్పవచ్చును. వరలక్ష్మీదేవి తనంతట తానే స్వప్నములో వచ్చి ప్రత్యక్షంబాయెను. ఆ చారుమతీదేవి వలననేగదా మనకిట్టి మహాభాగ్య సంపత్తులు గలిగె'నని చారుమతీ దేవిని మిక్కిలి పొగడుచు తమ తమ ఇండ్లకు పోయి చేరిరి.

నాటినుండియు చారుమతి మొదలగు స్త్రీలందరును ప్రతి సంవత్సరము ఈ వ్రతంబు చేయుచు పుత్రపౌత్రాభివృద్ధి గలిగి ధనకనక వస్తు వాహనముల తోడం గూడుకొని సుఖంబుగ నుండిరి.

కావున ఓ పార్వతీ! యీ ఉత్తమమైన వ్రతమును బ్రాహ్మణాది నాలుగు జాతులవారును చేయవచ్చును. అటు లొనర్చిన సర్వ సౌభాగ్యములు గలిగి సుఖంఉగ నుందురు. ఈ కథను వినువారలకు, చదువువారలకు వరలక్ష్మీ ప్రసాదము వలన సకల కార్యంబులు సిద్ధించును.

ఇది భవిష్యోత్తర పురాణమునందు పార్వతీ పరమేశ్వర సంవాదమైన వరలక్ష్మీ వ్రతకల్ప కథా సంపూర్ణము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీరస్తు

అనంత వ్రతకల్పము

ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ అస్మాకం సహకుటుంబానాం క్షేమస్థైర్య విజయాయురారోగ్యైశ్వర్యాభివృద్ధ్యర్థం ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్ధ్యర్థం సత్సంతాన సౌభాగ్య శుభఫలావాప్త్యర్థం వర్షే వర్షే ప్రయుక్త శ్రీమదనంత పద్మనాభ దేవతా ముద్దిశ్య శ్రీమ దనంతపద్మనాభ దేవతా ప్రీత్యర్థం పద్మపురాణోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే.

కలశ పూజా

తదంగత్వేన కలశపూజాం కరిష్యే
కలశైర్గంధపుష్పాక్షతై రభ్యర్చ; కలశస్యోపరి హస్తం నిధాయ.

శ్లో॥ కలశస్య ముఖేవిష్ణు: కంఠేరుద్ర స్సమాశ్రితః,
మూలేతత్రస్థితో బ్రహ్మ మధ్యేమాతృగణా స్మృతా ॥
కుక్షౌతుసాగరాస్సర్వే సప్తద్వీపావసుంధరా,
ఋగ్వేదోథ యజుర్వేద స్సామవేదోహ్యథర్వణ ॥
అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః,
ఆయాంతు దేవపూజార్థ దురిత క్షయకారకాః ॥
గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతీ
నర్మదే సింధుకావేరి జలేస్మిన్ సన్నిధిం కురు ॥

యమునా పూజా

ధ్యానం : శ్లో॥ క్షీరోదార్ణవసంభూతే ఇంద్రనీల సమప్రభే,
ధ్యానం కరోమి యమునే విష్ణురూపి నమోస్తుతే.
యమునాదేవీం ధ్యాయామి.

ఆవాహనం : యమునే తే నమస్తుభ్యం సర్వకామప్రదాయినీ,
ఆవాహయామి భక్త్యా త్వాం సాన్నిధ్యం కురు సువ్రతే.
యమునాదేవీ మావాహయామి.

ఆసనం : నమస్కరోమి యమునే సర్వపాప ప్రణాశిని,
రత్నసింహాసనం దేవీ స్వీకురుష్వ మయార్పితం.
యమునాదేవ్యైనమః ఆసనం సమర్పయామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పాద్యం : సింహాసన సమారూఢే దేవశక్తి సమన్వితే,
పాద్యం గృహాణ దేవేశి సర్వలక్షణసంయుతే.
యమునాదేవ్యైనమః పాద్యం సమర్పయామి.

అర్ఘ్యం : నందిపాదే నమస్తుభ్యం సర్వపాప నివారిణి
అర్ఘ్యం గృహాణ యమునే మద్దత్త మిదముత్తమం ॥
యమునాదేవ్యైనమః అర్ఘ్యం సమర్పయామి.

ఆచమనీయం : హారవైడూర్య సంయుక్తే సర్వలోకహితే శివే,
గృహాణాచమనం దేవి శంకరార్ధ శరీరిణి
యమునాదేవ్యైనమః ఆచమనీయం సమర్పయామి.

స్నానం : దేవసలిలే నమస్తుభ్యం సర్వలోక హితేప్రియే,
సర్వపాపప్రశమని తుంగభద్రే నమోస్తుతే.
యమునాదేవ్యైనమః స్నానం సమర్పయామి.

వస్త్రయుగ్మం : గురుపాదే నమస్తుభ్యం సర్వలక్షణసంయుతే,
సువ్రతం కురు మే దేవీ తుంగభద్రే నమోస్తుతే.
యమునాదేవ్యైనమః వస్త్రయుగ్మం సమర్పయామి.

మధుపర్కం : కృష్ణవేణి నమస్తుభ్యం కృష్ణవేణి సులక్షణే,
మధుపర్కం గృహాణేదం మయాదత్తం శుభప్రదే.
యమునాదేవ్యైనమః మధుపర్కం సమర్పయామి.

ఆభరణాని : నందిపాదే నమస్తుభ్యం శంకరార్ధ శరీరిణి,
సర్వలోకహితే తుభ్యం భీమరథ్యై నమోస్తుతే.
యమునాదేవ్యైనమః ఆభరణాని సమర్పయామి.

ఉత్తరీయం : సహ్యాపాదసముద్భూతే సర్వకామఫలప్రదే,
సర్వలక్షణసంయుక్తే భవనాశిని తే నమః
యమునాదేవ్యైనమః ఉత్తరీయం సమర్పయామి.

గంధం : కృష్ణపాద సముద్భూతే గంగేత్రిపథగామిని,
జటాజూట సముద్భూతే సర్వకామఫలప్రదే.
యమునాదేవ్యైనమః గంధం సమర్పయామి.

అక్షతలు : గోదావరి నమస్తుభ్యం సర్వాభీష్ట ప్రదాయిని,
స్వీకురుష్వజగద్వంద్యే అక్షతా నమలాన్ శుభాన్.
యమునాదేవ్యై అక్షతాన్ సమర్పయామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పుష్పపూజ : మందారైః పారిజాతైశ్చ పాటలాశోక చంపకైః,
పూజయామి తవప్రీత్యై వందే భక్తవత్సలే.
యమునాదేవ్యై పుష్పాణి పూజయామి.

అథాంగ పూజా

ఓం చంచలాయై నమః	పాదౌ	పూజయామి
ఓం సుజంఘాయై నమః	జంఘే	పూజయామి
ఓం చపలాయై నమః	జానునీ	పూజయామి
ఓం పుణ్యాయై నమః	ఊరూ	పూజయామి
ఓం కమలాయై నమః	కటిం	పూజయామి
ఓం గోదావర్యై నమః	స్తనౌ	పూజయామి
ఓం భవనాశిన్యై నమః	కంఠం	పూజయామి
ఓం తుంగభద్రాయై నమః	ముఖం	పూజయామి
ఓం సుందర్యై నమః	లలాటం	పూజయామి
ఓం దేవ్యై నమః	నేత్రే	పూజయామి
ఓం పుణ్యశ్రవణకీర్తనాయై నమః	కర్ణౌ	పూజయామి
ఓం సునాసికాయై నమః	నాసికాం	పూజయామి
ఓం భాగీరథ్యై నమః	శిరః	పూజయామి

యమునాదేవ్యై నమః సర్వాణ్యంగాని పూజయామి.

ధూపం : దశాంగం గుగ్గులోపేతం చందనాగరుసంయుతం,
యమునాయై నమస్తుభ్యం ధూపోయం ప్రతిగృహ్యతాం.
యమునాదేవ్యైనమః ధూపం సమర్పయామి.

దీపం : ఘృతవర్తి సమాయుక్తం త్రైలోక్యతిమిరాపహమ్,
గృహాణ మంగళం దీపం సర్వేశ్వరి నమోస్తుతే.
యమునాదేవ్యైనమః దీపం దర్శయామి.

నైవేద్యం : శ్లో॥ భక్ష్యైశ్చ భోజ్యైశ్చ రసై షడ్భి స్సమన్వితం
నైవేద్యం గృహ్యతాందేవి యమునాయై నమోనమః
యమునాదేవ్యైనమః నైవేద్యం సమర్పయామి.

హస్త ప్రక్షాళనం : పానీయం పావనం శ్రేష్ఠం గంగాసరసోద్భవం
హస్తప్రక్షాళనార్థం వై గృహాణ సురపూజితే ॥
హస్త ప్రక్షాళనం సమర్పయామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తాంబూలం : కర్పూర వాసితం చూర్ణం క్రముకాద్యై స్సమన్వితం
తాంబూలం గృహ్యతాం దేవీ యమునాయై నమోస్తుతే ॥
తాంబూలం సమర్పయామి.

నీరాజన, మంత్రపుష్ప, ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి

ప్రార్థనం : శ్లో॥ యస్యస్మృత్యాచ నామోక్త్యా తపోయజ్ఞ క్రియాదిషు
న్యూనం సంపూర్ణతాంయాతి సద్యోవందే తమచ్యుతం ॥
యమునా పూజావిధానం సంపూర్ణం.

అథ శ్రీమ దనంత పద్మనాభ పూజాకల్పః

ధ్యానం : శ్లో॥ కృత్వాదర్భమయం దేవం పరిధాన సమన్వితం
ఫణైస్సప్తభిరావిష్టం పింగళాక్షం చ చతుర్భుజం
దక్షిణాగ్రకరే పద్మం శంఖం తస్యాప్యధః కరే
చక్రమూర్ధ్వకరే వామే గదాంతస్యాప్యధః కరే ॥
అవ్యయం సర్వలోకేశం పీతాంబరధరం హరిం
దుగ్ధాబ్ధిశాయనం ధ్యాత్వా దైవమావాహయే త్సుధీ ॥
ఓం నమోభగవతే వాసుదేవాయ
అనంత పద్మనాభాయనమః - ధ్యానం సమర్పయామి.

ఆవాహనం : ఆగచ్ఛానంత దేవేశ తేజోరాశే జగత్పతే
ఇమాంమయాకృతం పూజాం గృహాణ సురసత్తమ ॥
ఆవాహనం సమర్పయామి.

ఆసనం : అనంతాయ నమస్తుభ్యం సహస్ర శిరసేనమః
రత్నసింహాసనం చారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం ॥
ఆసనం సమర్పయామి.

తోరస్థాపనం : తస్యాగ్రతోదృఢం సూత్రం కుంకుమాక్తం సుదోరకం
చతుర్దశ గ్రంథి సంయుక్తం ఉపకల్ప్య ప్రజాజయేత్ ॥
తోరస్థాపనం కరిష్యామి

అర్ఘ్యం : అనంతగుణ రత్నాయ విశ్వరూప ధరాయ చ
అర్ఘ్యం దదామితేదేవ నాగాధిపతయే నమః
అర్ఘ్యం సమర్పయామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

 CC-O. In Public Domain. Digitized by eGangotri

పాద్యం : సర్వాత్మన్ సర్వలోకేశ సర్వవ్యాపిన్ సనాతనా,
పాద్యంగృహాణ భగవన్ దివ్యరూప నమోస్తుతే.
పాద్యం సమర్పయామి.

ఆచమనీయం : దామోదర నమస్తేస్తు నరకార్ణవతారక,
గృహాణాచమనం దేవ మయాదత్తం హి కేశవ.
ఆచమనీయం సమర్పయామి.

మధుపర్కం : అనంతానంత దేవేశ అనంత ఫలదాయక,
దధిమధ్వాజ్య నమ్మిశ్రం మధుపర్కం దదామి తే.
మధుపర్కం సమర్పయామి.

పంచామృత స్నానం : అనంత గుణగంభీర విశ్వరూపధరానమ,
పంచామృతైశ్చ విధివ త్స్నాపయామి దయానిధే.
పంచామృత స్నానం సమర్పయామి.

శుద్ధోదక స్నానం : గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతీ,
నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు,
స్నానం ప్రకల్పయేత్తీర్థం సర్వపాప ప్రముక్తయే.
శుద్ధోదకస్నానం సమర్పయామి.

వస్త్ర యుగ్మం : శ్రీధరాయ నమస్తుభ్యం విష్ణవే పరమాత్మనే,
పీతాంబరం ప్రదాస్యామి అనంతాయ నమోస్తుతే.
వస్త్ర యుగ్మం సమర్పయామి.

ఉపవీతోత్తరీయాన్ : నారాయణ నమస్తేస్తు త్రాహి మాం భవసాగరాత్,
బ్రహ్మసూత్రం చోత్తరీయం గృహాణ పురుషోత్తమ.
ఉపవీతోత్తరీయాన్ సమర్పయామి.

గంధం : శ్రీగంధం చందనోన్మిశ్రం కుంకుమాదిభిరన్వితం,
విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం.
గంధాన్ సమర్పయామి.

అక్షతాన్ : శాలీయాన్ తండులాన్ రమ్యాన్ మయాదత్తాన్ శుభావహాన్,
అచ్యుతానంత గోవింద అక్షతాన్ స్వీకురు ప్రభో.
అక్షతాన్ సమర్పయామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పుష్పపూజ : కరవీరై ర్జాతికుసుమై శ్చంపకైర్వకులైశ్శుభై:
శతపత్రైశ్చకల్హారై రర్చయే పురుషోత్తమ.
పుష్పాణి పూజయామి.

అథాంగ పూజా

ఓం అనంతాయ నమః	పాదౌ	పూజయామి
ఓం శేషాయ నమః	గుల్ఫౌ	పూజయామి
ఓం కాలాత్మనే నమః	జంఘే	పూజయామి
ఓం విశ్వరూపాయ నమః	జానునీ	పూజయామి
ఓం జగన్నాథాయ నమః	గుహ్యం	పూజయామి
ఓం పద్మనాభాయ నమః	నాభిం	పూజయామి
ఓం సర్వాత్మనే నమః	కుక్షిం	పూజయామి
ఓం శ్రీవత్సవక్షసే నమః	వక్షస్థలం	పూజయామి
ఓం చక్రహస్తాయ నమః	హస్తాన్	పూజయామి
ఓం ఆజానుబాహవే నమః	బాహూన్	పూజయామి
ఓం శ్రీకంఠాయ నమః	కంఠం	పూజయామి
ఓం చంద్రముఖాయ నమః	ముఖం	పూజయామి
ఓం వాచస్పతయే నమః	వక్త్రం	పూజయామి
ఓం కేశవాయ నమః	నాసికాం	పూజయామి
ఓం నారాయణాయ నమః	నేత్రే	పూజయామి
ఓం గోవిందాయ నమః	శ్రోత్రే	పూజయామి
ఓం అనంతపద్మనాభాయ నమః	శిరః	పూజయామి
ఓం విష్ణవే నమః	సర్వాణ్యంగాని	పూజయామి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అథాష్టోత్తర శత నామ పూజా

ఓం కృష్ణాయ నమః
ఓం కమలనాథాయ నమః
ఓం వాసుదేవాయ నమః
ఓం సనాతనాయ నమః
ఓం వసుదేవాత్మజాయ నమః
ఓం పుణ్యాయ నమః
ఓం లీలామానుషవిగ్రహాయ నమః
ఓం శ్రీవత్సకౌస్తుభధరాయ నమః
ఓం యశోదావత్సలాయ నమః
ఓం హరి:యే నమః 10
ఓం చతుర్భుజాత్తచక్రాసిగదా నమః
ఓం శంఖాంబుజాయుధాయుజాయ నమః
ఓం దేవకీనందనాయ నమః
ఓం శ్రీశాయ నమః
ఓం నందగోపప్రియాత్మజాయ నమః
ఓం యమునావేగసంహారిణే నమః
ఓం బలభద్రప్రియానుజాయ నమః
ఓం పూతనాజీవితహరాయ నమః
ఓం శకటాసురభంజనాయ నమః
ఓం నందవ్రజజనానందినే నమః
ఓం సచ్చిదానందవిగ్రహాయ నమః 20
ఓం నవనీతవిలిప్తాంగాయ నమః
ఓం నవనీతనటాయ నమః
ఓం అనఘాయ నమః
ఓం నవనీతహారాయ నమః
ఓం ముచుకుందప్రసాదకాయ నమః
ఓం షోడశస్త్రీసహస్రేశాయ నమః
ఓం త్రిభంగినే నమః
ఓం మధురాకృతయే నమః
ఓం శుకవాగమృతాబ్ధీందవే నమః
ఓం గోవిందాయ నమః 30
ఓం యోగినాంపతయే నమః
ఓం వత్సవాటిచరాయ నమః
ఓం అనంతాయ నమః
ఓం ధేనుకాసురభంజనాయ నమః
ఓం తృణీకృతతృణావర్తాయ నమః
ఓం యమళార్జునభంజనాయ నమః
ఓం ఉత్తాలోత్తాలభేత్రే నమః
ఓం తమాలశ్యామలాకృతియే నమః
ఓం గోపగోపీశ్వరాయ నమః
ఓం యోగినే నమః 40
ఓం కోటిసూర్యసమప్రభాయ నమః
ఓం ఇలాపతయే నమః
ఓం పరంజ్యోతిషే నమః
ఓం యాదవేంద్రాయ నమః
ఓం యదూద్వహాయ నమః
ఓం వనమాలినే నమః
ఓం పీతవాససే నమః
ఓం పారిజాతాపహారకాయ నమః
ఓం గోవర్ధనాచలోద్ధర్త్రే నమః
ఓం గోపాలాయ నమః 50
ఓం సర్వపాలకాయ నమః
ఓం అజాయ నమః
ఓం నిరంజనాయ నమః
ఓం కామజనకాయ నమః
ఓం కంజలోచనాయ నమః
ఓం మధుఘ్నే నమః
ఓం మధురానాథాయ నమః
ఓం ద్వారకానాయకాయ నమః
ఓం బలినే నమః
ఓం బృందావనాంతసంచారిణే నమః 60
ఓం తులసీదామభూషణాయ నమః
ఓం శమంతకమణేర్హర్త్రే నమః
ఓం నరనారాయణాత్మకాయ నమః
ఓం కుబ్జకృష్ణాంబరధరాయ నమః
ఓం మాయినే నమః
ఓం పరమపురుషాయ నమః
ఓం ముష్టికాసురచాణూర నమః
ఓం మల్లయుద్ధవిశారదాయ నమః
ఓం సంసారవైరిణే నమః
ఓం కంసారయే నమః
ఓం మురారయే నమః 70
ఓం నరకాంతకాయ నమః
ఓం అనాదిబ్రహ్మచారిణే నమః
ఓం కృష్ణావ్యసనకర్శకాయ నమః
ఓం శిశుపాలశిరచ్ఛేత్రే నమః
ఓం దుర్యోధనకులాంతకాయ నమః
ఓం విదురాక్రూరవరదాయ నమః
ఓం విశ్వరూపప్రదర్శకాయ నమః
ఓం సత్యవాచే నమః
ఓం సత్యసంకల్పాయ నమః
ఓం సత్యభామారతాయ నమః 80
ఓం జయినే నమః
ఓం సుభద్రాపూర్వజాయ నమః
ఓం విష్ణవే నమః
ఓం భీష్మముక్తిప్రదాయకాయ నమః
ఓం జగద్గురువే నమః
ఓం జగన్నాథాయ నమః
ఓం వేణునాదవిశారదాయ నమః
ఓం వృషభాసురవిధ్వంసినే నమః
ఓం బాణాసురకరాంతకృతే నమః
ఓం యుధిష్ఠిర ప్రతిష్ఠాత్రే నమః 90
ఓం బర్హిబర్హావతంసకాయ నమః
ఓం పార్థసారథియే నమః
ఓం అవ్యక్తాయ నమః
ఓం గీతామృతమహోదధియే నమః
ఓం కాళీయఫణిమాణిక్యరం నమః
ఓం జితశ్రీపదాంబుజాయ నమః
ఓం దామోదరాయ నమః
ఓం యజ్ఞభోక్త్రే నమః
ఓం దానవేంద్రవినాశకాయ నమః
ఓం నారాయణాయ నమః
ఓం పరబ్రహ్మణే నమః 100
ఓం పన్నగాశనవాహనాయ నమః
ఓం జలక్రీడాసమాసక్తగోపీ
వస్త్రాపహారకాయ నమః
ఓం పుణ్యశ్లోకాయ నమః
ఓం తీర్థకృతే నమః
ఓం వేదవేద్యాయ నమః
ఓం దయానిధయే నమః
ఓం సర్వతీర్థాత్మకాయ నమః
ఓం సర్వగ్రహరూపిణే నమః
ఓం ఓం పరాత్పరాయ నమః 108

అష్టోత్తర శతనామ పూజా సమర్పయామి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తోరగ్రంథి పూజా

ఓం కృష్ణాయ నమః	ప్రథమ గ్రంథిం	పూజయామి
ఓం విష్ణవే నమః	ద్వితీయ గ్రంథిం	పూజయామి
ఓం జిష్ణవే నమః	తృతీయ గ్రంథిం	పూజయామి
ఓం కాలాయ నమః	చతుర్థ గ్రంథిం	పూజయామి
ఓం బ్రహ్మణే నమః	పంచమ గ్రంథిం	పూజయామి
ఓం భాస్కరాయ నమః	షష్ఠమ గ్రంథిం	పూజయామి
ఓం శేషాయ నమః	సప్తమ గ్రంథిం	పూజయామి
ఓం సోమాయ నమః	అష్టమ గ్రంథిం	పూజయామి
ఓం ఈశ్వరాయ నమః	నవమ గ్రంథిం	పూజయామి
ఓం విశ్వాత్మనే నమః	దశమ గ్రంథిం	పూజయామి
ఓం మహాకాలాయ నమః	ఏకాదశ గ్రంథిం	పూజయామి
ఓం సృష్టిస్థిత్యన్తకారిణే నమః	ద్వాదశ గ్రంథిం	పూజయామి
ఓం అచ్యుతాయ నమః	త్రయోదశ గ్రంథిం	పూజయామి
ఓం అనంతపద్మనాభాయ నమః	చతుర్దశ గ్రంథిం	పూజయామి

ధూపం : వనస్పతి రసైర్దివ్యై ర్నానాగంధైశ్చ సంయుతం,
ఆఘ్రేయ స్సర్వ దేవానాం ధూపోయం ప్రతిగృహ్యతాం.
ధూపం సమర్పయామి.

దీపం : సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్ని నా ద్యోతితంమయా,
గృహాణ మంగళం దీపం త్రైలోక్య తిమిరాపహం.
దీపం సమర్పయామి.

నైవేద్యం : నైవేద్యం గృహ్య దేవేశ భక్తిం మే హ్యచలాంకురు,
ఈప్సితం మే వరం దేహి పరత్రచ పరాం గతిం.
అన్నం చతుర్విధం భక్ష్యైః రసైః షడ్భిః సమన్వితం,
మయానివేదితం తుభ్యం స్వీకురుష్వ జనార్దన,
నైవేద్యం సమర్పయామి.

తాంబూలం : పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం,
కర్పూర చూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం,
తాంబూలం సమర్పయామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నీరాజనం : సమ స్సర్వహితార్థాయ జగదాధార మూర్తయే,
సృష్టిస్థిత్యంతరూపాయ హ్యనంతాయ నమోనమః.
నీరాజనం సమర్పయామి.
మంత్రపుష్పం సమర్పయామి.

ప్రదక్షిణ నమస్కారాన్ : యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ
తానితాని ప్రణశ్యన్తి ప్రదక్షిణ పదేపదే.
పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవః
త్రాహిమాం కృపయాదేవ శరణాగత వత్సల.
అన్యథా శరణంనాస్తి త్వమేవ శరణం మమ
తస్మాత్కారుణ్యభావేన రక్షరక్ష జనార్దన,
నమస్తే దేవదేవేశ నమస్తే ధరణీధర
నమస్తే సర్వానాగేంద్ర నమస్తే పురుషోత్తమ.
ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.

తోరగ్రహణం : దారిద్ర్య నాశనార్థాయ పుత్ర పౌత్ర ప్రవృద్ధయే.
అనంతాఖ్య మిదం సూత్రం ధారయామ్యహ ముత్తమమ్.
తోరగ్రహణం కరిష్యామి

తోర నమస్కారం : అనంత సంసార మహాసముద్ర
మగ్నం మమభ్యుద్ధర వాసుదేవ.
అనంతరూపిన్ వినియోజయస్వ
హ్యనంత సూత్రాయ నమోనమస్తే
తోర నమస్కారం సమర్పయామి.

తోరబంధనం : సంసార గహ్వరగుహాసు సుఖం విహర్తుం
వాంఛంతి యే కురు కులోద్వహ శుద్ధసత్త్వాః
సంపూజ్యచ త్రిభువనేశ మనంతరూపం
బధ్నంతి దక్షిణకరే వరదోరకం తే.
తోర బంధనం కరిష్యామి.

జీర్ణతోర విసర్జనం : అనన్తానంత దేవేశ హ్యనంత ఫలదాయక
సూత్రగ్రంధిషు సంస్థాయ విశ్వరూపాయతే నమః

ఉపాయనదాన శ్లోకం : అనంతః ప్రతిగృహ్ణాతి అనంతో వై దదాతి చ,
అనంతస్తారకోభాభ్యా మనంతాయ నమోనమః.
ఇతి పూజావిధానం సమాప్తమ్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అనంతవ్రత కథారంభము (మూలము)

అరణ్యే వర్తమానాస్తే పాండవా దుఃఖ కర్శితాః కృష్ణం దృష్ట్వా మహాత్మానం ప్రణిపత్య యథాక్రమమ్.

యుధిష్ఠిర ఉవాచ:-

అహం దుఃఖేన సంతప్తో భ్రాతృభిః పరివారితః కథం ముక్తి ర్భవేదాస్మాక మనంత దుఃఖసాగరాత్.

శ్రీకృష్ణ ఉవాచ:-

అనంత వ్రతమిత్యస్తి సర్వపాప ప్రణాశనం, సర్వసిద్ధి ప్రదంన్నృణాం స్త్రీణాంచైవ యుధిష్ఠిర,
అనంత కీర్తిదం నృణా మనంత శ్రీకరం శుభం. అనంత పుత్రసుఖద మనంతాభీష్టదాయకం.
శుక్లపక్షే చతుర్దశ్యాం మాసి భాద్రపదే శుభే, తస్యానుష్ఠాన మాత్రేణ సర్వపాపైః ప్రముచ్యతే.

యుధిష్ఠిర ఉవాచ:-

కృష్ణకోఽ యం త్వయాఖ్యాతః కోఽనంత ఇతి విశ్రుతః, కిం శేషో నాగరూపోవా అనంత స్తక్షకోపి వా.
పరమాత్మాథవానంత ఉత బ్రహ్మేన ఉచ్యతే, కోయం దేవోఽనంత సంజ్ఞస్తథ్యం మే బ్రూహి కేశవ.
అనంత ఇత్యహంపార్థ విశ్వరూపం నిబోధమే, ఆదిత్య గ్రహచారేణ యః కాల ఉపపద్యతే.
కలాకాష్ఠా ముహూర్తాది దినరాత్ర శరీరవాన్, పక్షర్తు మాసవర్షాది యుగకల్ప వ్యవస్థయా.
యోఽయంకాలో మయాఖ్యాతః సోఽనంత ఇతి సంజ్ఞికః,సోఽహంకాలోఽవ తీర్ణోత్రభువో భారాపనుత్తయే
దానవానాం వినాశాయ వసుదేవ కులేభవం, మాం విద్ధ్యనంతం త్వం పార్థ కృష్ణం జిష్ణుం హరిం శివమ్.
బ్రహ్మాణం భాస్కరం శేషం సర్వవ్యాపిన మీశ్వరమ్, విశ్వరూపం మహాత్మానం సృష్టిస్థిత్యంత కారణమ్.
అనంత పద్మనాభం చ నారసింహం చ వామనం, ప్రత్యయార్థం మయా పార్థ మమరూపం ప్రదర్శితమ్.
పూర్వమేవ పరబ్రహ్మయోగిధ్యేయ మనుత్తమమ్, విశ్వరూప మనంతం చ యస్మినింద్రాశ్చతుర్దశ.
వసవో ద్వాదశాదిత్యా రుద్రా ఏకాదశ స్తథాః, సప్తర్షయ స్సముద్రాశ్చ పర్వతాస్సరితో ద్రుమా.
నక్షత్రాణి దిశోభూమిః పాతాళం భూర్భువాదికం, మా కురుష్వాత్రసందేహ మహమేవ యుధిష్ఠిర.

యుధిష్ఠిర ఉవాచ:-

కిం పుణ్యం కిం ఫలం తస్య కిం దానం కస్యపూజనం, కేన చాపి పురా చీర్ణం మర్త్యలోకే ప్రకాశితమ్,
ఏతత్సమస్తం విస్తార్య తథ్యం మే బ్రూహి కేశవ

శ్రీకృష్ణ ఉవాచ:-

ఆసీః పురాకృతయుగే సుమంతో నామవైద్విజః, వసిష్ఠగోత్రేచోత్పన్నః సురూపాం చ భృగోస్సుతామ్.
దీక్షా నామోవయేమే తాం వేదోక్తవిధినా తతః, తస్యాః కాలేనసంజాతా దుహితానంత లక్షణా.
శీలా నామ సుశీలా చ వర్ధతే మాతృవేశ్మని, మాతా తస్యాస్తు కాలేన జ్వర దాహేన పీడితా.
వినాశ నదీతీరే మృతాస్వర్గ పురం యయౌ, సుమన్తోఽపి తతోఽన్యాం వై ధర్మలోపభయాత్సునః.
ఉపయేమే విధానేన కర్కశాం నామ నామతః, దుశ్శీలాం కర్కశాం చండీం నిత్యం కలహకారిణీం.
సాపి శీలా పితృగృహే గృహార్చనరతా బభౌ, కుడ్యస్తంభకూటమూలేషు దేహలీతోరణాదిషు.
చాతుర్వర్ణ్య కరంగైశ్చ రక్తపీతైస్సితాసితైః, స్వస్తికైః పద్మసంఘైశ్చసార్చయంతీ ముహుర్ముహుః.
పితాదృష్ట్వా సుమంతోఽపి స్త్రీచిహ్నం యౌవనేస్థితాం, కస్మైదేయా మయా బాలేత్యచింతయ దతీవ సః.
మునిః కౌండిన్యనామావై వివాహేచ్ఛు రథాగతః, తస్మై ప్రదేయా కన్యేతి సుమంతే నాపి నిశ్చితం.
తతో దత్వా మునీంద్రాయ కౌండిన్యాయ శుభేదినే, స్వగృహ్యోక్తవిధానేన వివాహ మకరోత్తతః.
నిర్వర్త్యోద్వాహికం సర్వంప్రోక్తవాన్ కర్కశాం ద్విజః, కించి ద్వైవాహికం దేయం జామాతుః పారితోషికమ్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

 CC-O. In Public Domain. Digitized by eGangotri

తచ్ఛ్రుత్వాకర్కశా క్రుద్ధా ప్రవిశ్యగృహ మంటపమ్, కవాటం సుస్థిరంబద్ధ్వా బభాషే గమ్యతామితి.
భోజ్యావశిష్ట చూర్ణేన పాథేయంచ చచార సః, కౌండిన్యోఽపి వివాహ్యైనాం పథిగచ్ఛన్ శనై శ్శనైః.
శీలాం సుశీలా మాదాయ నవోఢాం గోరథేనచః గచ్ఛన్ మధ్యాహ్న వేళాయాం సముత్తీర్య సరిత్తటే,
కర్తుం మధ్యాహ్నికం స్నానం జలాశయ ముపాగమత్. దదర్శశీలా సాస్త్రీణాం సమూహం రక్తవాససామ్,
చతుర్దశ్యామర్చయంతం భక్త్యాదేవం పృథక్పృథక్. ఉపగమ్య శనైశ్శీలా పప్రచ్ఛ స్త్రీకదమ్బకం,
నార్యః కి మస్తినో బ్రూత కిం నామ వ్రతమీదృశ్యం. తా ఊచుర్యోషిత స్సర్వా అనంతవ్రత మిత్యథ,
సాబ్రవీదహ మప్యేత త్కరిష్యే వ్రత ముత్తమమ్. విధానం కీదృశం తత్ర కోదేవః కస్యపూజనం,
బ్రూత పుణ్యాంగనా స్సర్వా ఏతద్విస్తార్య తత్త్వతః.

స్త్రియ ఊచుః :-

శుక్లపక్షే నభస్యేతు చతుర్దశ్యామ్ ప్రపూజయేత్, అనంతం సరితస్తీరే శ్రుత్వాచైవ హరేఃకథామ్.
స్నాత్వానద్యాం నమస్కృత్య ధౌతవస్త్రధరశ్శుచిః, శుచౌ దేశే సమాలిప్య గోమయేన విచక్షణః.
మండలంకారయేత్తత్ర సర్వతోభద్ర సంజ్ఞికం, పద్మమష్టదళోపేతం మధ్యే కర్ణికయాన్వితం.
విధినా పరితఃకుర్యా త్తత్రశోభోపశోభితం, శ్వేతం తండుల చూర్ణేన పంచవర్ణేన కారయేత్.
తస్యదక్షిణపార్శ్వేతు కుంభం సంస్థాపయేద్బుధః. తన్మధ్యే చార్చయేద్దేవ మనంతం సర్వతోముఖమ్,
కృత్వాదర్భమయందేవం శ్వేతదీపేస్థితం హరిం. సమన్వితం సప్తఫణైః పింగాక్షం చ చతుర్భుజం,
దక్షిణాగ్రకరే పద్మం శంఖం తస్యాప్యధఃకరే. చక్రమూర్ధ్వకరే వామే గదాం తస్యాప్యధఃకరే,
ఏవం ధ్యాన మనంతస్య కథితం బ్రహ్మవిత్తమైః. కుంభేచ మండలేచైవ బింబేచైవ సమర్చయేత్,
అర్చయే ద్దేవదేవేశం మండలే ధూపదీపకైః. దివ్య పుష్పైశ్చ నైవేద్యం ప్రత్యేకం చ చతుర్దశం,
తస్యాగ్రతో దృఢం సూత్రంకుంకుమాక్తం సుదోరకం. చతుర్దశగ్రంధి యుక్త ముపకల్ప్య ప్రయోజయేత్,
పంచప్రస్థ ప్రమాణేన గోధుమానాం ప్రయత్నతః. అష్టావింశతి సంఖ్యాని గుడమిశ్రాణి కారయేత్,
అర్ధం విప్రాయ దాతవ్య మర్ధం భోక్తవ్యమాత్మనా. పూజాద్రవ్యాణి సర్వాణి స్యు శ్చతుర్దశ సంఖ్యయా,
బ్రాహ్మణాన్పూజయేత్పశ్చాద్భుంజీ యాత్స్వస్థమానసః. ధ్యాత్వానారాయణం దేవ మనంతం విశ్వరూపిణమ్,
వర్షేవర్షేనవం సూత్రం యత్నేనైవతు ధారయేత్. తతశ్చతుర్దశే వర్షే కుర్యా దుద్యాపనం బుధః,
భుక్త్వా తతో వ్రజేద్గేహ మిదంప్రోక్తం వ్రతంతవ. ఇత్యుక్తాతాభి రార్యాభిస్తత్సాహాయ్యేన ధీమతీ,
సాశీలా తద్వ్రతం చక్రే కరే బద్ధ్వా సుదోరకం. పాథేయ శేషం విప్రాయ దత్త్వాభుక్త్వాతతో యయౌ,
తస్మిన్క్షణే హ్యనంతస్య ప్రసాదాద్భూతి రుత్తమా. అష్టైశ్వర్యం వ్రతేనైవ సంజాతం లోకసమ్మతం,
తస్యాశ్రమః శ్రియాయుక్తోధనధాన్య సమన్వితః. ఆగతాతిథి సత్కార శోభితః శాంత సత్త్వవాన్,
తం దృష్ట్వా బాంధవా స్సర్వే ప్రహర్షం పరమంగతాః. అనంతవ్రత మాహాత్మ్యం ఖ్యాతం సర్వత్రభూరిశః.
సాపి మాణిక్య కాంచీభి ర్నూపురైశ్చ విభూషితా, దివ్యస్రగ్వస్త్ర సంపన్నా సావిత్రీ ప్రతిమా బభౌ.
కదాచి దుపవిష్టేన కౌండిన్యేన దురాత్మనా, శీలాయాహస్త మూలేతు దృష్టం బద్ధం సుదోరకం.

కౌణ్డిన్య ఉవాచ:-

కిమిదం దోరకం శీలే కస్యవశ్యాయతే ధృతం, మమవాన్యస్యవాబాలే కిమర్థంబ్రూహి తత్త్వతః.
సత్యంప్రోవాచ సా శీలా హ్యనంతోయం మయాధృతః, తస్య ప్రసాదాత్సంతాన ధనధాన్యాది సంపదః.
లభంతే సంపదస్సర్వే తదిదం హి మయాధృతం, తస్యాస్త ద్వచనం శ్రుత్వాసాక్షేపం త్రుటితం రుషా.
కోనంత ఇతి దేవోయం బ్రువతా తేన పాండవ, క్షిప్తం జ్వాలాకులే వహ్నౌ హాహాకృత్వాప్రధావతీ,
శీలా గృహీత్వా తత్సూత్రం క్షీరమధ్యే వినిక్షిపేత్, తేన కర్మవిపాకేన తస్య సా శ్రీః క్షయంగతా.
గోధనం తస్కరైర్నీతం గృహం దగ్ధం ధనం గతం, యత్ర యత్రస్థితం గేహే తత్ర తత్ర వినాశితం.
స్వజనైః కలహో నిత్యా వర్జితం భాషితం జనైః, అనంతాక్షేపదోషేణ దారిద్ర్యం చాగతం గృహే.
నకశ్చి ద్భాషితం లోకే తేన సార్థం యుధిష్ఠిర, తతో జగామ కౌండిన్యో నిర్వేదాద్వనగహ్వరం.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అనంతం మనసా ధ్యాయన్ కదా ద్రక్ష్యామి కేశవం, ఏవం నిరశనం గుహ్యం బ్రహ్మచర్యవ్రతం చరన్.
ప్రయయౌ విహ్వల: పార్థ అరణ్యం జనవర్జితం, తత్రాపశ్యన్ మహాచూతం ఫలితం పుష్పితం తథా.
వర్జితం పక్షి సంఘైశ్చ కీటకైశ్చ వివర్జితం, తం పప్రచ్ఛ త్వయానంత: కశ్చిద్దృష్టో మహాద్రుమ.
త్వం బ్రూహి సోఽప్యువాచైనం నానంతంవేద్మ్యహం ద్విజ, ఏవం నిరాకృతస్తేన గాం దదర్శ సవత్సకామ్.
తృణమధ్యే ప్రధావంతీ మిత శ్చేతశ్చ పాండవ, తామప్యువాచ: కౌండిన్య కిమనంత స్త్వయేక్షిత:.
గౌరప్యువాచ కౌండిన్య: నానంతం వేద్మ్యహం ద్విజ, తతో వ్రజన్ దదర్శాగ్రే గోవృషం శాద్వలే స్థితం.
దృష్ట్వా పప్రచ్ఛ గోస్వామి న్ననంతో వీక్షితస్త్వయా, గోవృషస్త మువాచైనం నానంతం వేద్మ్యహం ద్విజ.
తతో వ్రజన్ దదర్శాగ్రే రమ్యం పుష్కరిణీ ద్వయం, అన్యోన్యం జలకల్లోలై ర్వీచీ పర్యంత సంగమం.
ఛన్నం కుముదకల్హారై: కుముదోత్పలమండితం. సేవితం భ్రమరైర్హంసై శ్చక్రకారండ వైర్బకై:.
తేహ్యపృచ్ఛద్ద్విజోఽనంతో యువాభ్యాముపలక్షిత:, ఊచతు: పుష్కరిణ్యౌతు నావాభ్యా ముపలక్షిత:.
తథావ్రజన్ దదర్శాగ్రే గార్దభం కుంజరం తథా, తావప్యువాచ కౌండిన్యోయువాభ్యా ముపలక్షిత:.
నావాభ్యాం వీక్షితోఽనంత స్తచ్ఛ్రుత్వా విషసాదహ, తస్మిన్ క్షణేతు నిర్విణ్ణ: కౌండిన్యో బ్రాహ్మణోత్తమ:.
కృపయానంతదేవోఽపి ప్రత్యక్ష స్తత్క్షణా దభూత్, వృద్ధబ్రాహ్మణరూపేణ ఏ హ్యేహీ త్యుక్తవాన్ ద్విజం.
ప్రవేశయిత్వా స్వగృహం, గృహీత్వా దక్షిణంకరం, స్వాం పురీం దర్శయామాస దివ్యనారీ గణైర్యుతామ్.
తస్మి న్ని విష్టమాత్మానం వరసింహాసనే శుభే, పార్శ్వస్థం శంఖ చక్రాఢ్యం సదా గరుడసేవితం.
దర్శయామాస విప్రాయ పూర్వోక్తం విశ్వరూపిణం, విభూతిభిరిహాష్టాభి రనంతం విశ్వతోముఖమ్.
తం దృష్ట్వా సద్విజోఽనంత మువాచ వరయాముదా, నమోనమస్తే వైకుంఠ శ్రీవత్సపదలాంఛన.
త్వన్నామస్మరణా త్పాప మశేషం న: ప్రణశ్యతు, నమోనమస్తే గోవింద నారాయణ జనార్దన.
త్వన్నామస్మరణా త్పాప మశేషం న: ప్రణశ్యతు, వరేణ్య యజ్ఞ పురుష ప్రజాపాలనతత్పర:.
ప్రళయాగ్ని సహస్రస్య మోహద్వీపశతస్య చ:, సంసార వార్ధేర్నౌకాయై నమస్తుభ్యం జనార్దన.
ప్రమాణేన దిశశ్చైవ పాతాళం భూర్భువాదికం, సృజతే బ్రహ్మరూపేణ త్రాయతే విష్ణురూపధృత్.
సంహర్త్రే రుద్రరూపేణ నమస్తుభ్యం త్రిమూర్తయే, పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవ:.
త్రాహి మాం పుండరీకాక్ష శరణాగతవత్సల, అద్య మే సఫలం జన్మం జీవితం చ సుజీవితం.
యత్తవాంఘ్రి యుగాంభోజే మన్మనోభ్రమ రాయతే, తత స్తుష్టో హ్యనంతోపి దదౌ తస్మై వరత్రయం.
దారిద్ర్య నాశనం ధర్మం విష్ణులోకంచ శాశ్వతమ్, లబ్ధ్వా వరత్రయం విప్రో హ్యువాచ సురసత్తమం.
కశ్చూత: కాచ గౌ: కోపి వృష: కిం తత్సరోద్వయం, క: ఖర: కుంజర: కోవా కో ద్విజో బ్రూహి కేశవ.
చూతం విద్ధి మహాన్ విద్వాన్ విద్యాగర్వ సమన్విత:, శిష్యే భ్యోనదదౌ విద్యాం తస్మాద్వృక్షోఽభవద్ద్విజ:.
సా గౌర్ధనాఢ్యో విప్రేభ్యో: న దదాతి సుసత్కృతం, అన్నం తస్మాత్తృణం భూమౌ నాస్తి తత్కారణాత్తత:.
వృషోఽపి గర్వ యుక్తస్సన్ ఊషరక్షేత్రదో నృప:, ధర్మా ధర్మౌ సరోయుగ్మం ఖర: పరనిందక:.
కుంజరోఽసౌ ద్విజశ్రేష్ఠ ధర్మవిక్రయకో నర:, ఇత్యుక్తం చ మయా సర్వమనంతో విప్రరూపధృత్.
చరానంత వ్రతం త్వం చ నవవర్షాణి పంచ చ, తతస్తుష్ట ప్రదాస్యామి నక్షత్రస్థాన ముత్తమమ్.
ఇహలోకేతు విపులాన్ సర్వాన్కామానవాప్నుహి, ఇతి దత్త్వావరం దేవ స్తత్రై వాంతరధీయత.
కౌండిన్యోఽప్యాగతో గేహం చచార వ్రతముత్తమం, శీలయా సహ ధర్మాత్మా భుక్త్వా భోగాన్యథేప్సితాన్.
పుత్రపౌత్రై: పరివృత స్తతో నక్షత్రతాం గత:, కల్పస్థాయీ చ సంభూతో దృశ్యతేఽద్యాపిస ద్విజ:.
కుంభజేన పురా చీర్ణం మర్త్య లోకే ప్రకాశితం, సగరేణ దిలీపేన భరతేన మహాత్మనా,
హరిశ్చంద్రేణ భూపేన జనకేనాపి పాండవ, ఏతేచాన్యే చ బహవ: రాజ్యం భుక్త్వాదివంగతా:.
ఏతత్తే కథితం పార్థ వ్రతానా ముత్తమం వ్రతం. యత్కృత్వా సర్వపాపేభ్యో విముక్తస్సుఖమశ్ను తే.
ఏవై శృణ్వంతి సతతం పఠ్యమానం నృపోత్తమ. అష్టైశ్వర్యాదిభోగాంశ్చ భుంజ్యేత్ర స్వజనైస్సహ,
సర్వపాపై ర్వినిర్ముక్తాస్తే యాంతి పరమాంగతిమ్.

ఇతి భవిష్యోత్తర పురాణే అనంత వ్రతకల్ప: సమాప్త:

Sri Vidyabharathi Book Centre, Sringeri

 CC-O. In Public Domain. Digitized by eGangotri

అనంతవ్రత కథారంభము

సూతపౌరాణికుండు శౌనకాది మహర్షులం గాంచి ఇట్లనియె; ఓ మునిశ్రేష్ఠులారా! లోకంబున మనుజుండు దారిద్ర్యముచే పీడింపబడుచుండెనేని అట్టి దారిద్ర్యమును తొలగజేయునట్టి యొక వ్రత శ్రేష్ఠంబు గలదు. దానిని జెప్పెద వినుండు. పూర్వము పాండురాజ పుత్రుడైన ధర్మరాజు తమ్ములతోడ నరణ్యమున వాసము చేయుచు మిగుల కష్టంబుల ననుభవించి యొకనాడు కృష్ణునింగాంచి "మహాత్మా! నేను తమ్ములతోడ అనేక దినములుగా నరణ్యవాసము చేయుచు మిగుల కష్టము జెందియున్నవాడను, ఇట్టి కష్టసాగరము నందుండి కడతేరునట్టి ఉపాయమును జెప్పవలయు"నని ప్రార్థించిన శ్రీకృష్ణుడు ఇట్లనియె.

"ఓ ధర్మరాజా! పురుషునకును, స్త్రీలకును సకల పాపంబుల పోగొట్టి సకల కార్యముల సమకూర్చునట్టి యనంత వ్రతంబను నొక వ్రతము కలదు. మఱియు నా యనంత వ్రతమును భాద్రపద శుక్లపక్ష చతుర్దశినా డొనర్పవలయును. అట్లు గావించిన కీర్తియును, సుఖమును, శుభమును, పుత్రలాభమును గలుగు"నని వచించిన ధర్మరాజు ఇట్లనియె.

"ఓ రుక్మిణీ ప్రాణవల్లభా! ఆ అనంతుడను దైవంబెవరు? అతం డాదిశేషుడా! లేక తక్షకుడా! లేక సృష్టికర్తయైన బ్రహ్మయా! లేక పరమాత్మ స్వరూపుడా" యని అడిగిన శ్రీకృష్ణుం డిట్లనియె.

"ఓ పాండుపుత్రా! అనంతుడనువాడను నేనేతప్ప మఱి యెవరును కాదు. సూర్యగమనముచే కళాకాష్ఠ ముహూర్తములనియు, పగలు రాత్రియనియు, యుగ సంవత్సర ఋతు మాసకల్పములనియు నీ సంజ్ఞ కలుగ నొప్పుచున్న కాలంబెద్ది కలదో అదియే నా స్వరూపము. నేనే కాలస్వరూపుడను, అనంతు డనుపేరున భూభారము తగ్గించుట కొరకును, రాక్షస సంహారము కొరకును వసుదేవుని గృహమున జన్మించితిని. నన్ను కృష్ణునిగాను, విష్ణునిగాను, హరిహరబ్రహ్మలుగను, సర్వవ్యాపక పరమేశ్వర స్వరూపునిగను, సృష్టిస్థితిలయ కారణభూతునిగను, అనంతపద్మనాభునిగను, మత్స్య కూర్మాద్యవతార స్వరూపునిగను నెరుంగుము. ఏ నాహృదయమందే పదునలుగు రింద్రులును, అష్టవసువులును, ఏకాదశ రుద్రులును, ద్వాదశాదిత్యులును, సప్తర్షులును, సరిదద్రిద్రుమములును, భూర్భువస్స్వర్లోకాదులు నున్నవో అట్టి నాస్వరూపమును నీ కెఱింగించితి"ననిన ధర్మరాజు కృష్ణమూర్తింగాంచి "ఓ జగన్నాథా! నీవు వచించిన అనంత వ్రతంబెటు లాచరింపవలయును? ఆ వ్రతం బాచరించిన నేమి ఫలము గలుగును? ఏయే దానములం చేయవలయును? ఏ దైవమును పూజింపవలయును? పూర్వం బెవరీ వ్రతం బాచరించి సుఖము జెందిరి?" అని యడిగిన కృష్ణమూర్తి యిట్లనియె.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

"ఓ ధర్మరాజా! చెప్పెద వినుము. పూర్వయుగములందు వసిష్ఠగోత్రోద్భవుండును, వేదశాస్త్రార్థ సంపన్నుడును నగు సుమంతుడను నొక బ్రాహ్మణుండు కలడు. అతనికి భృగుమహాఋషి పుత్రికయగు దీక్షాదేవియను భార్య కలదు. ఆ దీక్షాదేవితోడ సుమంతుడు చిరకాలము కాపురము సేయ దీక్షాదేవి గర్భము దాల్చి సుగుణవతియగు నొక కన్యను గనెను. ఆ బాలికకు శీలయను నామకరణం బొనర్చిరి.

ఇట్లుండ కొన్ని దినంబులకు దీక్షాదేవి తాపజ్వరంబుచే మృతినొందెను. పిదప సుమంతుడు వైదిక కర్మలోప భయంబుచే కర్కశయను నొక కన్యను వివాహము జేసికొనెను. ఆ కర్కశ మిగుల కఠినచిత్తురాలుగను, గయ్యాళిగను, కలహకారిణిగను నుండెను. ఇట్లుండ ప్రథమభార్య యగు దీక్షాదేవి పుత్రికయైన శీల తండ్రి గృహముననే పెరుగుచు, గోడలయందును, గడపలయందును చిత్రవర్ణంబులతో ప్రతిమలను వ్రాయుచు, కూటము మొదలగు స్థలములయందు శంఖ పద్మాదులవలె ముగ్గులు పెట్టుచు దైవభక్తిగలదై యుండెను. ఇట్లుండగా నా శీలకు వివాహకాలము సంప్రాప్తమైన తోడనే సుమంతుడు వివాహము చేయవలయునని ప్రయత్నంబు చేయుచుండ కౌండిన్య మహాముని కొన్నిదినంబులు తపస్సుచేసి, పిదప పెండ్లి చేసుకొనవలయునను నిచ్చగలిగి దేశదేశములం దిరుగుచు నీసుమంతుని గృహంబునకు వచ్చెను. అంత సుమంతుడు కౌండిన్య మహాముని నర్ఘ్యపాద్యాదులచే పూజించి శుభదినంబున శీలయను తన కూతురునిచ్చి వివాహము చేసెను. ఇట్లు వివాహము జరిగిన పిమ్మట సుమంతుడు అల్లునికి ఏదైన బహుమానం బియ్యవలయునని తలంచి తన భార్యయగు కర్కశ యొద్దకుపోయి "ఓ ప్రియురాలా! మన యల్లునికి ఏదైన బహుమానం బియ్యవలయును గదా! ఏమి ఇయ్యవచ్చు"నని యడుగగనే యా కర్కశ చివుక్కునలేచి లోపలికిం బోయి తలుపులు గడియవేసికొని ఇక్కడ ఏమియు లేదు పొమ్మనెను. అంత సుమంతుడు మిగుల చింతించి దారిబత్తెంబునకైన నియ్యక బంపుట యుక్తము కాదని తలంచి పెండ్లికి చేయబడి మిగిలియుండెడు పేలపుపిండి నిచ్చి యల్లునితోడ కూతురును బంపెను. అంత కౌండిన్యుండును సదాచార సంపన్నురాలగు భార్యతోడ బండినెక్కి తిన్నగ తన యాశ్రమంబునకు బోవుచు మధ్యాహ్న వేళయైనందున సంధ్యా వందనాది క్రియలు సల్పుటకై బండిదిగి తటాకంబున కేగెను. నాటిదినము నవంతపద్మనాభ చతుర్దశి గావున నచ్చోట నొక ప్రదేశమునందు అనేకమంది స్త్రీలు ఎఱ్ఱని వస్త్రంబులం ధరించుకొని మిగుల భక్తియుక్తులై వేర్వేరుగా ననంతపద్మనాభ స్వామిని పూజ సేయుచుండగ కౌండిన్యుని భార్యయగు శీల యది చూచి మెల్లగా ఆ స్త్రీలయొద్దకు బోయి, "ఓ వనితామణులారా! మీరే దేవుని పూజించుచున్నారు? ఈ వ్రతము పేరేమి? నాకు సవిస్తరంబుగా నానతీయవలయు"నని ప్రార్థించగా, యప్పతివ్రత లిట్లనిరి. "ఓ పుణ్యవతీ చెప్పెదము వినుము. ఇది అనంత పద్మనాభస్వామి వ్రతము. ఈ వ్రతంబు గాంచిన ననంత ఫలంబు లభించును. మఱియు భాద్రపద శుక్ల చతుర్దశినాడు నదీ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తీరంబునకుపోయి స్నానం బొనర్చి శుభ్ర వస్త్రములం గట్టుకొని పరిశుద్ధమైన స్థలమును గోమయముచే నలికించి సర్వతోభద్రంబను నెనిమిది దళములుగల తామర పుష్పము వంటి మండలమును నిర్మించి, యా మండలమునకు చుట్టును పంచవర్ణపు ముగ్గులతోను, తెల్లని బియ్యపు పిండిచేతను నలంకరించి నానావిధ ముగ్గులంబెట్టి ఆ వేదికకు దక్షిణపార్శ్వంబున నుదకపూరిత కలశంబు నునిచి యా వేదికనడుమ సర్వవ్యాపకుండయిన అనంత పద్మనాభస్వామిని దర్భతో నొనర్చి యం దావాహనము చేసి,

శ్లో॥ కృత్వాదర్భమయం దేవం శ్వేతద్వీపే స్థితం హరిమ్,
సమన్వితం సప్తఫణైః పింగళాక్షం చతుర్భుజం.

అను నీ శ్లోకము చొప్పున శ్వేత ద్వీపవాసిగను, పింగళాక్షుండుగను, సప్తఫణసహితుండుగను, శంఖ చక్ర గదా ధరుండుగను ధ్యానముచేసి, కల్పోక్తప్రకారముగ షోడశోపచార పూజ లొనర్చి, ప్రదక్షిణ నమస్కారములం గావించి, పదునాలుగు ముళ్ల గలిగి కుంకుమతో దడిసిన క్రొత్తదోరంబును ఆ పద్మనాభస్వామి సమీపమున నుంచి పూజించి అయిదుపల్ల గోధుమపిండితో నిరువదెనిమిది యతిరసములం జేసి నైవేద్యము పెట్టి తోరంబు గట్టుకొని పదునాలుగు అతిరసములను బ్రాహ్మణులకు పాయసదానము లిచ్చి తక్కిన వానిని తాను భుజింపవలయును. మఱియు పూజాద్రవ్యములన్నియు పదునాలుగేసిగా నుండవలయును. పిదప బ్రాహ్మణ సమారాధన మొనర్చి అనంత పద్మనాభ స్వామిని ధ్యానించుచు నుండవలయును. ఓ శీలా! ఇట్లు వ్రతము పరిసమాప్తముచేసి ప్రతి సంవత్సరమునం దుద్యాపనము చేసి మరల వ్రతము నాచరించుచుండవలయు"నని చెప్పిన కౌండిన్యముని భార్యయగు శీల యనునది తక్షణంబున స్నానం బొనర్చి యా స్త్రీల సాహాయము వలన వ్రతము నాచరించి తోరము గట్టుకొని దారి బత్తెమునకుగాను తెచ్చిన సత్తుపిండిని వాయనదానమిచ్చి తానును భుజించి సంతుష్టయై, భోజనాదులచే సంతృప్తుడైన తన పెనిమిటితో బండినెక్కి యాశ్రమమునకుం బోయెను.

అంత శీల అనంతవ్రతం బాచరించిన మాహాత్మ్యమువలన నాశ్రమంబెల్ల స్వర్ణమయముగాను, గృహం బష్టైశ్వర్య యుక్తముగాను నుండుటం గాంచి దంపతు లిరువురును సంతోషభరితులై సుఖముగ నుండిరి. శీల-గోమేధిక పుష్యరాగ మరకత మాణిక్యాది మణిగణఖచిత భూషణ భూషితురాలై యతిథి సత్కారములం గావించుచుండెను.

అట్లుండ నొక్కనాడు దంపతు లిరువురుం గూర్చుండియుండగ దురాత్ముండగు కౌండిన్యుండు శీల సందిటనుండు తోరముం జూచి 'ఓ కాంతా! నీవు సందియం దొక తోరము గట్టుకొనియున్నావు గదా! అదెందుల కొఱకు కట్టికొని యున్నావు?

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నన్ను వశ్యంబు చేసికొనుటకా లేక మరియొకరిని వశ్యంబు చేసికొనుటకు గట్టుకొన్నావా' యని యడిగిన నా శీల యిట్లనియె -

"ఓ ప్రాణనాయకా! అనంత పద్మనాభస్వామిని ధరించియున్నాను. ఆ దేవుని యనుగ్రహంబు వలననే మనకీ ధనధాన్యాది సంపత్తులు గలిగి యున్న"వని యథార్థము వచించిన కౌండిన్యుండు మిగుల కోపోద్రిక్తుడై కండ్లెఱ్ఱజేసి యనంతుడనగా నే దేవుండని దూషించుచు నా తోరమును త్రెంచి భగభగ మండుచుండెడు నగ్నిలో బడవైచెను. అంత నా శీల హాహాకారం బొనర్చుచు పరుగెత్తిపోయి యా తోరమును తీసుకొనివచ్చి పాలలో దడిపి పెట్టెను.

పిదప గొన్ని దినంబులకు కౌండిన్యుం డిట్టి యపకృతి యొనర్చి నందువలన నతని ఐశ్వర్యంబంతయు నశించి గోధనములు దొంగలు పాలుగను, గృహమగ్ని పాలుగను ఆయెను. మరియు గృహమునం దెచ్చటెచ్చట పెట్టిన వస్తువులు అచ్చటచ్చటనే నశించెను. మాటలాడంబోయిన చోట నెల్ల కలహము సంభవించెను. ఎచ్చోటికిం బోయిన నెవరును మాటలాడరైరి.

అంత కౌండిన్యుండు ఏమియుం దోచక దారిద్ర్యముచే పీడింపబడుచు వనగహ్వరంబు ప్రవేసించి క్షుద్బాధాపీడితుండయి అనంతపద్మనాభ స్వామిపై జ్ఞాపకంబు గలిగి అమ్మహాదేవు నెట్లు చూడంగలనని మనంబున ధ్యానించుచు పోయిపోయి ఒకచోట పుష్పఫల భరితంబగు గొప్ప మామిడి చెట్టునుచూచి ఆ చెట్టుపై నొక పక్షియైనను వ్రాలకుండుటం గాంచి ఆశ్చర్యము నొంది ఆ చెట్టుతో నిట్లనియె: ఓ వృక్షరాజమా! అనంతుడను నామంబుగల దైవమును చూచితివా? యని యడిగిన నా వృక్షము నే నెరుంగనని చెప్పెను.

అంత కౌండిన్యుండు మరికొంత దూరముపోయి పచ్చిగడ్డిలో నీవలనావల తిరుగుచున్న దూడతోడం గూడిన ఒక గోవును గాంచి, ఓ కామధేనువా! అనంత పద్మనాభస్వామిని చూచితివా యని అడిగిన నదియు తా నెరుగనని చెప్పెను.

పిదప కౌండిన్యుండు మరికొంత దూరమువెళ్లి మోకాలు మట్టు పచ్చికలో నిలుచుండియుండు నొక వృషభమును వీక్షించి యో వృషభరాజా! అనంత పద్మనాభ స్వామిని చూచితివా యని అడిగిన, అనంత పద్మనాభస్వామి యెవరో నే నెరుంగనని చెప్పెను.

పిమ్మట మరికొంత దూరము పోగా నొకచోట రమ్యంబై మనోహరంబైన రెండు కొలంకులు తరంగంబులతోడం గూడియును కమల కల్హార కుముదోత్పలంబుల తోడం గూడియును, హంసకారండవ చక్రవాకాదులతోడం గూడియును, ఒక కొలనునుండి జలంబులు మరియొక కొలనికి పొరలు చుండుటయును గాంచి, ఓ కమలాకరంబులారా! మీరు అనంతపద్మనాభ స్వామిని చూచితిరా యని అడిగెను,

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అందులకు ఆ పుష్కరిణులు మే మెరుగమని చెప్పగా, కౌండిన్యుండు మరికొంత దూరము పోగా నొకచోట నొక గాడిదయును ఒక యేనుగును నిలుచుకొని యుండెను. వానిం జూచి మీరు అనంత పద్మనాభస్వామిని జూచితిరా యని అడిగెను. అవి అనంతపద్మనాభస్వామి యెవరో మే మెరుంగమని చెప్పెను.

అంత కౌండిన్యుండు మిగుల విషాదంబునొంది దుఃఖాక్రాంతుడై మూర్ఛవోయి క్రిందపడెను. అప్పుడు భగవంతుని కృప గలిగి వృద్ధ బ్రాహ్మణ రూపధారుండయి కౌండిన్యుని చెంతకు వచ్చి "ఓ విప్రోత్తమా! ఇటు ర"మ్మని పిలిచికొని తన గృహంబునకు కొంపోయెను. అంత నా గృహము నవరత్న మణిగణ ఖచితంబుగను, దేవాంగనల తోడం గూడియు నుండుటంగాంచి యాశ్చర్యంబు నొందియుండ, సదా గరుడ సేవితుండుగను, శంఖచక్రధరుండుగను నుండు తన స్వస్వరూపమును పద్మనాభస్వామి చూపించిన కౌండిన్యుండు సంతోష సాగరమగ్నుండై భగవంతుని ఈ విధంబున భజియించెను.

'నమోనమస్తే వైకుంఠ శ్రీవత్స శుభలాంచన త్వన్నామస్మరణా త్పాపమశేషం నఃప్రణశ్యతి, నమోనమస్తే గోవిందా నారాయణ జనార్దనా' యని యిటుల అనేక విధంబుల స్తోత్రముచేసిన అనంత పద్మనాభస్వామి మిగుల సంతుష్టుండై 'ఓవిప్రోత్తమా! నీవు చేసిన స్తోత్రంబుచే నేను మిగుల సంతసించితిని. నీకు ఎల్లప్పటికిని దారిద్ర్యము సంభవించకుండునటులును, అంత్యకాలమున శాశ్వత విష్ణులోకము గలుగునట్లును వరము నిచ్చితి'ననిన కౌండిన్యుండు ఆనందాంబుధిం దేలుచు ఇటులనియె -

ఓజగన్నాథా! నే త్రోవలో చూచిన ఆమామిడిచెట్టు వృత్తాంతమేమి? యా ఆవు ఎక్కడిది? ఆ వృషభంబు ఎక్కడినుండి వచ్చె? ఆ కొలను విశేషంబేమి? ఆ గాడిద, ఏనుగు, బ్రాహ్మణులు ఎవ్వరని అడిగిన భగవంతు డిట్లనియె -

ఓ బ్రాహ్మణ శ్రేష్ఠుడా! పూర్వము ఒక బ్రాహ్మణుడు సకల విద్యలను జదువుకొని గర్వంబుచే ఎవ్వరికిని విద్యచెప్పక పోవుటచే అడవిలో ఎవరికిని నుపయోగించని మామిడిచెట్టుగా జన్మించెను. తొల్లి యొకండు మహాభాగ్యవంతుడై యుండి తన జీవితకాలమునందు ఎన్నడును బ్రాహ్మణులకు అన్నప్రదానము చేయనందున పశువుగా పుట్టి గడ్డి తిన నోరు ఆడక పచ్చిగడ్డిలో తిరుగుచున్నాడు. ముందొక రాజు ధనమదాంధు డయి బ్రాహ్మణులకు చవిటి భూమిని దానము జేసినందున ఆరాజు వృషభంబై అడవిలో తిరుగుచున్నాడు. ఆ కొలంకులు రెండును ధర్మం బొకటి యధర్మం బొకటి యని ఎరుంగుము. ఒక మానవుడు సర్వదా పరులను దూషించుచు నుండినందున గాడిదయై పుట్టి తిరుగుచున్నాడు. పూర్వము ఒక పురుషుడు తన పెద్దలు చేసిన దానధర్మములను తానేవిక్రయించి వెనకేసుకొనుట వలన నాతడే ఏనుగుగా జన్మించెను. అనంత పద్మనాభుండైన నేనే బ్రాహ్మణ రూపముతో నీకు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ప్రత్యక్షమైతిని. కాన నీవు ఈ యనంతవ్రతంబును పదునాలుగు సంవత్సరములు ఆచరించితివేని నీకు నక్షత్ర స్థానము నిచ్చెదనని వచియించి భగవంతుడు అంతర్ధానము నొందె.

పిదప కౌండిన్యముని తన గృహమునకు వచ్చి భార్యతో జరిగిన వృత్తాంతంబంతయు జెప్పి పదునాలుగు సంవత్సరములు అనంత వ్రతంబు నాచరించి ఇహలోకమున పుత్రపౌత్రాది సంపద లనుభవించి యంత్యకాలంబున నక్షత్రమండలంబు చేరెను.

ఓ ధర్మరాజా! ఆ మహాత్ముండగు కౌండిన్యుండు నక్షత్ర మండలంబు నందు కానంబడుచున్నాడు. మరియు నగస్త్య మహాముని ఈ వ్రతంబు నాచరించి లోకంబునం బ్రసిద్ధి పొందెను. సగర, దిలీప, భరత, హరిశ్చంద్ర, జనక మహారాజు మొదలగు అనేక రాజులు ఈ వ్రతం బొనర్చి ఇహలోకంబున రాజ్యముల ననుభవించి యంత్యంబున స్వర్గముం బొందిరి. కావున నీవ్రత కథను సాంగము వినువారలు ఇహలోకంబున అష్టైశ్వర్యంబుల ననుభవించి పిదప నుత్తమ పదంబును బొందుదురు.

ఇట్లు భవిష్యోత్తర పురాణమున చెప్పబడిన
అనంత వ్రతకథ సంపూర్ణము.

శ్రీరస్తు

కేదారేశ్వర వ్రతకల్పము

ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ అస్మాకం సహకుటుంబానాం క్షేమస్థైర్య విజయాయురారోగ్యైశ్వర్యాభి వృద్ధ్యర్థం ధర్మార్థకామమోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం ఇష్టకామ్యార్థ సిద్ధ్యర్థం సత్సంతాన సౌభాగ్య శుభఫలావాప్త్యర్థం వర్షే వర్షే ప్రయుక్త కేదారేశ్వర దేవతా ముద్దిశ్య కేదారేశ్వర దేవతా ప్రీత్యర్థం కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే. ఆదౌ గణాధిపతి పూజాం, కలశ పూజాంచ కుర్యాత్.

తత: కేదారేశ్వర పూజా మారంభ:

ధ్యానమ్ : శూలం డమరుకంచైవ దధానం హస్తయుగ్మకే,
కేదారదేవ మీశానం ధ్యాయే త్రిపురఘాతినం.
కేదారేశ్వరాయ నమ: ధ్యాయామి.

ఆవాహనం : కైలాసశిఖరే రమ్యే పార్వత్యా స్సహిత ప్రభో,
ఆగచ్ఛ దేవదేవేశ మద్భక్త్యా చంద్రశేఖర.
కేదారేశ్వరాయ నమ: ఆవాహయామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆసనం : సురాసురశిరోరత్న ప్రదీపిత పదాంబుజ,
కేదారదేవ మద్దత్త మాసనం ప్రతిగృహ్యతామ్.
కేదారేశ్వరాయ నమః ఆసనం సమర్పయామి.

పాద్యం : గంగాధర నమస్తేస్తు త్రిలోచన వృషధ్వజ,
మౌక్తికాసన సంస్థాయ కేదారాయ నమోనమః.
కేదారేశ్వరాయ నమః పాద్యం సమర్పయామి.

అర్ఘ్యం : అర్ఘ్యం గృహాణ భగవన్భక్త్యా దత్తం మహేశ్వరః,
ప్రయచ్ఛమే మనస్తుష్టిం భక్తానామిష్టదాయకం.
కేదారేశ్వరాయ నమః అర్ఘ్యం సమర్పయామి.

ఆచమనం : మునిభిర్నారద ప్రఖ్యై ర్నిత్యమాఖ్యాతవైభవ,
కేదారదేవ భగవన్ గృహాణాచమనం విభో.
కేదారేశ్వరాయ నమః ఆచమనం సమర్పయామి.

మధుపర్కం : కేదారదేవ భగవన్ సర్వలోకేశ్వర ప్రభో,
మధుపర్కం ప్రదాస్యామి గృహాణత్వం శుభానవై
కేదారేశ్వరాయ నమః మధుపర్కం సమర్పయామి.

పంచామృతస్నానం : స్నానం పంచామృతైర్దేవ తతశ్శుద్ధోదకై రపి,
గృహాణ గౌరీరమణ తద్భక్తేన మయార్పితమ్.
కేదారేశ్వరాయ నమః పంచామృత స్నానం సమర్పయామి.

శుద్ధోదక స్నానం : నదీజలం సమాయుక్తం మయాదత్త మనుత్తమం,
స్నానం స్వీకురు దేవేశ సదాశివ నమోస్తుతే.
కేదారేశ్వరాయ నమః శుద్ధోదక స్నానం సమర్పయామి.

వస్త్రయుగ్మం : వస్త్రయుగ్మం సదాశుభ్రం మనోహర మిదం శుభం,
దదామి దేవదేవేశ భక్త్యేదం ప్రతిగృహ్యతామ్.
కేదారేశ్వరాయ నమః వస్త్రయుగ్మం సమర్పయామి.

యజ్ఞోపవీతం : స్వర్ణయజ్ఞోపవీతం చ కాంచనం చోత్తరీయకం,
రుద్రాక్షమాలయా యుక్తం దదామి స్వీకురు ప్రభో.
కేదారేశ్వరాయ నమః యజ్ఞోపవీతం సమర్పయామి.

గంధం : సమస్త గంధ ద్రవ్యాణాం దేవత్వమసి జన్మభూః,
భక్త్యా సమర్పితం ప్రీత్యా మధుగంధాది గృహ్యతాం.
కేదారేశ్వరాయ నమః గంధాన్ సమర్పయామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అక్షతాన్ : అక్షతోఽసి స్వభావేస భక్తానా మక్షతం పదం,
దదాసి నాథ మద్దత్తై రక్షతైః ప్రీయతాం భవాన్.
కేదారేశ్వరాయ నమః అక్షతాన్ సమర్పయామి.

పుష్పపూజ : కల్పవృక్షప్రసూనై స్త్వం పూర్వైరభ్యర్చితస్సురైః,
కుంకుమై పార్థివై రేభి రిదానీ మర్చ్యతాం మయా.
కేదారేశ్వరాయ నమః పుష్పాణి సమర్పయామి.

తతః ఇంద్రాది లోకపాలకపూజాం కుర్యాత్

శివస్య దక్షిణేభాగే బ్రహ్మణే నమః. ఉత్తరభాగే విష్ణవే నమః,
మధ్యే కేదారేశ్వరాయ నమః.

అథ అంగపూజా

ఓం మహేశ్వరాయ నమః	పాదౌ	పూజయామి
ఓం ఈశ్వరాయ నమః	జంఘే	పూజయామి
ఓం కామరూపాయ నమః	జానునీ	పూజయామి
ఓం హరాయ నమః	ఊరూం	పూజయామి
ఓం త్రిపురాంతకాయ నమః	గుహ్యాం	పూజయామి
ఓం భవాయ నమః	కటిం	పూజయామి
ఓం గంగాధరాయ నమః	నాభిం	పూజయామి
ఓం మహాదేవాయ నమః	ఉదరం	పూజయామి
ఓం పశుపతయే నమః	హృదయం	పూజయామి
ఓం పినాకినే నమః	హస్తాన్	పూజయామి
ఓం శివాయ నమః	భుజౌ	పూజయామి
ఓం శితికంఠాయ నమః	కంఠం	పూజయామి
ఓం విరూపాక్షాయ నమః	ముఖం	పూజయామి
ఓం త్రినేత్రాయ నమః	నేత్రాన్	పూజయామి
ఓం రుద్రాయ నమః	లలాటం	పూజయామి
ఓం శర్వాయ నమః	శిరః	పూజయామి
ఓం చంద్రమౌళయే నమః	మౌళిం	పూజయామి

పశుపతయే నమః సర్వాణ్యంగాని పూజయామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అథాష్టోత్తర శత నామ పూజా

ఓం శివాయ నమః
ఓం మహేశ్వరాయ నమః
ఓం శంభవే నమః
ఓం పినాకినే నమః
ఓం శశిశేఖరాయ నమః
ఓం వామదేవాయ నమః
ఓం విరూపాక్షాయ నమః
ఓం కపర్దినే నమః
ఓం నీలలోహితాయ నమః
ఓం శంకరాయ నమః 10
ఓం శూలపాణినే నమః
ఓం ఖట్వాంగినే నమః
ఓం విష్ణువల్లభాయ నమః
ఓం శిపివిష్టాయ నమః
ఓం అంబికానాథాయ నమః
ఓం శ్రీకంఠాయ నమః
ఓం భక్తవత్సలాయ నమః
ఓం భవాయ నమః
ఓం శర్వాయ నమః
ఓం త్రిలోకేశాయ నమః 20
ఓం శితికంఠాయ నమః
ఓం శివాప్రియాయ నమః
ఓం ఉగ్రాయ నమః
ఓం కపాలినే నమః
ఓం కామారినే నమః
ఓం అంధకాసురసూదనాయ నమః
ఓం గంగాధరాయ నమః
ఓం లలాటాక్షాయ నమః
ఓం కాలకాలాయ నమః
ఓం కృపానిధయే నమః 30
ఓం భీమాయ నమః
ఓం పరశుహస్తాయ నమః
ఓం మృగపాణివే నమః
ఓం జటాధరాయ నమః
ఓం కైలాసవాసినే నమః
ఓం కవచినే నమః
ఓం కఠోరాయ నమః
ఓం త్రిపురాంతకాయ నమః
ఓం వృషాంకాయ నమః
ఓం వృషభారూఢాయ నమః 40
ఓం భస్మోద్ధూళితవిగ్రహాయ నమః
ఓం సామప్రియాయ నమః
ఓం సర్వమయాయ నమః
ఓం త్రయీమూర్తయే నమః
ఓం అనీశ్వరాయ నమః
ఓం సర్వజ్ఞాయ నమః
ఓం పరమాత్మాయ నమః
ఓం సోమసూర్యాగ్నిలోచనాయ నమః
ఓం హవిషే నమః
ఓం యజ్ఞమయాయ నమః 50
ఓం సోమాయ నమః
ఓం పంచవక్త్రాయ నమః
ఓం సదాశివాయ నమః
ఓం విశ్వేశ్వరాయ నమః
ఓం వీరభద్రాయ నమః
ఓం గణనాథాయ నమః
ఓం ప్రజాపతయే నమః
ఓం హిరణ్యరేతాయ నమః
ఓం దుర్ధర్షాయ నమః
ఓం గిరిశాయ నమః 60
ఓం గిరీశాయ నమః
ఓం అనఘాయ నమః
ఓం భుజంగభూషణాయ నమః
ఓం భర్గాయ నమః
ఓం గిరిధన్వినే నమః
ఓం గిరిప్రియాయ నమః
ఓం కృత్తివాసాయ నమః
ఓం పురారాతయే నమః
ఓం భగవతే నమః
ఓం ప్రమథాధిపాయ నమః 70
ఓం మృత్యుంజయాయ నమః
ఓం సూక్ష్మతనవే నమః
ఓం జగద్వ్యాపినే నమః
ఓం జగద్గురవే నమః
ఓం వ్యోమవేశాయ నమః
ఓం మహాసేనజనకాయ నమః
ఓం చారువిక్రమాయ నమః
ఓం రుద్రాయ నమః
ఓం భూతపతయే నమః
ఓం స్థాణవే నమః 80
ఓం అహిర్బుధ్న్యాయ నమః
ఓం దిగంబరాయ నమః
ఓం అష్టమూర్తయే నమః
ఓం అనేకాత్మాయ నమః
ఓం సాత్త్వికాయ నమః
ఓం శుద్ధవిగ్రహాయ నమః
ఓం శాశ్వతాయ నమః
ఓం ఖండపరశవే నమః
ఓం అజాయ నమః
ఓం పాశవిమోచకాయ నమః 90
ఓం మృడాయ నమః
ఓం పశుపతయే నమః
ఓం దేవాయ నమః
ఓం మహాదేవాయ నమః
ఓం అవ్యయాయ నమః
ఓం హరియే నమః
ఓం పూషదంతభేత్రే నమః
ఓం అవ్యగ్రాయ
ఓం దక్షాధ్వరహరాయ నమః
ఓం హరాయ నమః 100
ఓం భగనేత్రభిదే నమః
ఓం అవ్యక్తాయ నమః
ఓం సహస్రాక్షాయ నమః
ఓం సహస్రపాదవే నమః
ఓం అపవర్గప్రదాయ నమః
ఓం అనంతాయ నమః
ఓం తారకాయ నమః
ఓం పరమేశ్వరాయ నమః 108

అష్టోత్తర శతనామ పూజా సమర్పయామి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అథసూత్రగ్రంథి పూజా

ఓం శివాయ నమః	ప్రథమగ్రంథిం	పూజయామి
ఓం శాంతాయ నమః	ద్వితీయగ్రంథిం	పూజయామి
ఓం మహాదేవాయ నమః	తృతీయగ్రంథిం	పూజయామి
ఓం వృషభధ్వజాయ నమః	చతుర్థగ్రంథిం	పూజయామి
ఓం గౌరీశాయ నమః	పంచమగ్రంథిం	పూజయామి
ఓం రుద్రాయ నమః	షష్టమగ్రంథిం	పూజయామి
ఓం పశుపతయే నమః	సప్తమగ్రంథిం	పూజయామి
ఓం భీమాయ నమః	అష్టమగ్రంథిం	పూజయామి
ఓం త్ర్యంబకాయ నమః	నవమగ్రంథిం	పూజయామి
ఓం నీలలోహితాయ నమః	దశమగ్రంథిం	పూజయామి
ఓం హరాయ నమః	ఏకాదశగ్రంథిం	పూజయామి
ఓం స్మరహరాయ నమః	ద్వాదశగ్రంథిం	పూజయామి
ఓం భర్గాయ నమః	త్రయోదశగ్రంథిం	పూజయామి
ఓం స్వయంభువే నమః	చతుర్దశగ్రంథిం	పూజయామి
ఓం శర్వాయ నమః	పంచదశగ్రంథిం	పూజయామి
ఓం సదాశివాయ నమః	షోడశగ్రంథిం	పూజయామి
ఓం ఈశ్వరాయ నమః	సప్తదశగ్రంథిం	పూజయామి
ఓం ఉగ్రాయ నమః	అష్టాదశగ్రంథిం	పూజయామి
ఓం శ్రీకంఠాయ నమః	ఏకోనవింశతిగ్రంథిం	పూజయామి
ఓం నీలకంఠాయ నమః	వింశతిగ్రంథిం	పూజయామి
ఓం కేదారేశ్వరాయ నమః	ఏకవింశతిగ్రంథిం	పూజయామి

శ్రీ కేదారేశ్వరాయ నమః
నానావిధ పరిమళ పుష్పాణి సమర్పయామి.

ధూపం : దశాంగ ధూపముఖ్యంచ హ్యాంగార వినివేశితం,
ధూపం నుగంధై రుత్పన్నం త్వాం ప్రీణయతు శంకర.
కేదారేశ్వరాయ నమః ధూపమాఘ్రాపయామి.

దీపం : యోగినాం హృదయే నైవజ్ఞానదీపాం కురోహ్యాసి,
బాహ్యదీపో మయాదత్తః గృహ్యాతాం భక్తగౌరవాత్.
కేదారేశ్వరాయ నమః దీపం దర్శయామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నైవేద్యం : త్రైలోక్యమపి నైవేద్యం న తే తృప్తిస్తథా బహిః
నైవేద్యం భక్తవాత్సల్యాద్గృహ్యతాం త్ర్యంబకంత్వయా.
కేదారేశ్వరాయ నమః నైవేద్యం సమర్పయామి.

తాంబూలం : నిత్యానందస్వరూపస్త్వం యోగిహృత్కమలే స్థితః,
గృహాణభక్త్యా మద్దత్తం తాంబూలం ప్రతిగృహ్యతాం.
కేదారేశ్వరాయ నమః తాంబూలం సమర్పయామి.

పునరర్ఘ్యం : అర్ఘ్యం గృహాణ భగవన్ భక్త్యాదత్తం మహేశ్వర,
ప్రయచ్ఛ మే మనస్తుష్టిం భక్తానా మిష్టదాయకం.
కేదారేశ్వరాయ నమః పునరర్ఘ్యం సమర్పయామి.

నీరాజనం : కర్పూరం చంద్రసంకాశం జ్యోతిస్సూర్యమివోదితం.
భక్త్యా దాస్యామి కర్పూర నీరాజన మిదం శివ.
కేదారేశ్వరాయ నమః నీరాజనం సమర్పయామి.

ప్రదక్షిణం : భూతేశ భువనాధీశ సర్వదేవాదిపూజిత,
ప్రదక్షిణం కరోమి త్వాం వ్రతం మే సఫలం కురు.
కేదారేశ్వరాయ నమః ప్రదక్షిణం సమర్పయామి.

నమస్కారాన్ : హరః శంభో మహాదేవ విశ్వేశామర వల్లభ,
శివ శంకర సర్వాత్మన్ నీలకంఠ నమోస్తుతే.
కేదారేశ్వరాయ నమః నమస్కారాన్ సమర్పయామి.

ప్రార్థన : అభీష్టసిద్ధిం కురు మే శివావ్యయ మహేశ్వర,
భక్తానాం వరదానార్థం మూర్తీకృత కళేబర.
కేదారేశ్వరాయ నమః ప్రార్థయామి.

సూత్రగ్రహణం : కేదార దేవదేవేశ భగవ న్నంబికాపతే,
ఏకవింశ ద్దినేతస్మిన్ సూత్రం గృహ్ణామ్యహం ప్రభో.
సూత్రగ్రహణంకరిష్యే

తోరబంధన మంత్రం : ఆయుశ్చ విద్యాంచ తథా సుఖం చ
సౌభాగ్యవృద్ధిం కురు దేవదేవ,
సంసార ఘోరాంబునిధౌ నిమగ్నం
మాం రక్ష కేదార నమో నమస్తే.
తోరబంధనంకరిష్యే

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వాయనదానం : కేదారః ప్రతిగృహ్ణాతు కేదారో వైదదాతి చ.
కేదారస్తారకోభాభ్యాం కేదారాయ నమోనమః.
వాయనదానం కరిష్యామి

ప్రతిమాదానం : కేదారః ప్రతిమాం యస్మాద్రాజ్యం సౌభాగ్యవర్ధినీ,
తస్మాదస్యాః ప్రదానేన మమాస్తు శ్రీరచంచలా.
ఇతి ప్రతిమాదానమంత్రః
ఇతి పూజావిధానం సంపూర్ణమ్.

కేదారేశ్వర వ్రత కథారంభః (మూలము)

సూత ఉవాచ:-
యస్య ప్రసాదాద్భువనం క్రియతే స చరాచరం, తం ప్రణమ్య మహాదేవం భగవంత ముమాపతిమ్॥
కేదారవ్రతమాహాత్మ్యం సర్వకల్యాణకారణం. ప్రవక్ష్యామి జగద్భూత్యై మునిభిశ్చ పురాకృతాం.
హృతం శంకర దేహార్థం దేవ్యా యద్వ్రత చర్యయా, యద్వ్రతం చరతాం లోకే సంభవంతి విభూతయః.
ఆరోగ్యమాయుః కీర్తిశ్చ వర్ధతే శృణ్వతామిదం, ఏకవింశతివారా దృశ్చరత్యేత ద్వ్రతోత్తమమ్.
ఇహాముత్రచ కల్యాణం విందతి ధ్రువముత్తమం, వ్రతం సమాచరన్మర్త్యః సౌభాగ్యం కాంతిమేవచ.
ఆయుశ్శ్రియంచ లభతే శివలోకే మహీయతే, తస్మాద్విజోవా రాజావా వైశ్యోవా శూద్ర ఏవవా.
యేచాప్యన్యే నరాఃకురుస్సంయతాం వ్రతముత్తమం, అస్తిపూర్వోత్తరేభాగే పృథివ్యాంధరణీధరః.
కైలాస ఇతి విఖ్యాతః శ్రీమాన్ లోకనమస్కృతః, రాజతై ర్విమలైశ్శృంగై స్సర్వరత్న విచిత్రితైః.
తటిద్గణ సమాకీర్ణై శారదాభ్రై రివస్థితైః, నానాద్రుమలతాకీర్ణై ర్నానా పుష్పఫలైర్యుతైః
నానావిహగ సంఘుష్టై ర్నానానిర్ఝర సంకులైః, సాలైస్తమాలైస్తిల కై ర్హింతాలైర్వకులైరపి.
అశోకైః కరకైర్నింబై శ్చందనైర్దేవదారుభి, నారికేళామ్ర పనస పూగ పున్నాగ చంపకైః.
ఏలై శ్చాన్యైశ్చ తరుభి శ్శోభితం పుణ్యకాననం, ఏతస్యశిఖరే రమ్యే యోగిబృందనిషేవితే.
యక్షకిన్నర గంధర్వ సిద్ధవిద్యాధరై ర్వృతే, సమావసతి విశ్వాత్మా పినాకీ ప్రమథైర్వృతః.
అంబికాసహితః శ్రీమాన్ సర్వదేవ నమస్కృతః, ఏకదా తస్యశిఖరే రుద్రాణీ సహిత శ్శివః.
తథాపి కుర్వన్ వసతిం సురాణాం దర్శనం దదౌ, అగ్నిర్వాయుస్తథాదిత్య శ్చంద్రమా స్సహతారకః.
బ్రహ్మాదయో వసిష్ఠాద్యాస్తే సర్వేతం నిషేవితే, రంభా తిలోత్తమాచైవ సహజన్యాచ మేనకా.
యాశ్చాన్యా దేవవనితాః పరితస్తు పినాకినం, మాతరశ్చండికాద్యాశ్చ కార్తికేయో గజాననః.
నంద్యాదయో దేవగణా స్సారూప్య సహితాస్థ్సితాః, ఏవం ప్రవర్తమానాయాం సభాయాం రుద్రసన్నిధౌ.
నారదప్రముఖా స్తత్ర జగ్ముస్తేన ప్రచోదితాః, తేషాంప్రవృత్తే మధురే గీతే సర్వమనోహరే.
వాదిత్రలయసంయుక్తాం ననృతుశ్చాప్సరోగణాః, తాసా మప్సరసాంమధ్యే రంభా సర్వాంగసుందరీ.
మధురం లాస్యమకరో త్సర్వగీర్వాణ సమ్మతం, తత్రభృంగిరిటిర్నామ సమయే శివసమ్మతమ్.
అద్భుతం వికటం నృత్త మకరో ద్ధర సన్నిధౌ, తత్రప్రవర్తతే హాస స్సురాణాం శివయోః పురః.
మహాకలకల శ్చాసీ ద్గిరికందర పూరణః. ఏవం ప్రహసనాంతేతు శ్రీమాన్ సర్వేశ్వరో బ్రవీత్.
సాధుభృంగిరిటే సమ్యక్కృతం ప్రహసనం త్వయా, ఇత్యుక్త్వా భగవాన్ తస్మై ప్రసాదమకరోద్విభుః

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

హరప్రసాదా త్సుప్రీత సురైశ్చ సుబహూకృత:, హరం ప్రదక్షిణీ కుర్వన్ వినా దేవీం సమాహిత:.
ప్రణామ మకరో త్తస్మై వినయేన సమన్విత:, తతో దే వ్యబ్రవీద్వాక్యం దేవముద్వీక్ష్యసస్మితా.
మద్భాగం పరిహృత్యాసౌ కృతవాన్ స్త్వత్ప్రదక్షిణం, ప్రణామస్య కిమేతస్య కారణం పరమేశ్వర.
బ్రూహిమే తత్త్వత స్సర్వం శ్రోతుం కౌతూహలంహిమే, తయైవముక్తో భగవాన్ బభాషే శశిశేఖర:.
యోగినో న నమంతిత్వాం పరమార్థ విద: ప్రియే, ఏ భజంతి ప్రియేత్వాం తు తేషాం నాస్తిప్రయోజనం.
ఇత్యుక్త్వాసౌ మహేశాన తత్యాజ ప్రియమీశ్వరీ, శక్త్యావినా కృతాస్సోధ త్వగస్థి విషమాంగభృత్.
లంబాత్వగస్థి శేషా సా నిస్సారా వికటా భవత్. తతస్తుదేవీ కుపితా దేవతాభి: ప్రసాదితా.
జగామ ముక్త్వా కైలాసం పరమం గౌతమాశ్రమం, సింహైర్నాగైశ్చ శార్దూలై ర్హరిణైశ్చ నిషేవితం.
పన్నగైర్గరుడై శ్చాపి విముక్తాన్యోన్య మత్సరై:, నానాద్రుమ లతాకీర్ణం సేవితం పరమర్షిభి:,
సర్వలోక ప్రియకరం సర్వకామ ఫలప్రదం, గౌతమోఽపి మహాతేజా స్సమిత్కుశ ఫలానిచ.
వన్యాని హోమయోగ్యాని వనాదాహృత్య నిర్గత:, మునిస్తు స్వాశ్రమాభ్యాసే శోభాముద్వీక్ష్య విస్మిత:
కిమిదం తాపసారణ్య మిదానీం శోభితం భృశమ్, ఇతిచింతసమావిష్టో వివేశ స్వాశ్రమం ముని:.
ప్రవిశ్య పద్మపత్రాక్షీం భవానీం వీక్ష్యభూషితాం, సోఽపృచ్ఛ దభిపూజ్యైనాం తత్రాగమన కారణం.
పృష్టా సా మునినాదేవీ స్వ విషాదస్య కారణం, ఉక్త్వాచ సుఖమాసీనం ప్రణమ్య పునరబ్రవీత్.
భగవన్ హరదేహార్ధం యాదృశే నాప్యతే మయా, తాదృశం మే వ్రతం బ్రూహి యద్వశే యోగి సమ్మతం.
తచ్ఛ్రుత్వాతు మహాతేజా భవాన్యా వాక్యమీరితం, సమీక్ష్య సర్వశాస్త్రాణి పురాణానిచ సర్వశ:.
అభీష్టవరదంచైవ శ్రీమత్కేదార నామకం, ఆచచక్షే మునివరో భవాన్యై సువ్రతం మహత్.
అపర్ణాచా బ్రవీద్వాక్యం వ్రతస్యాస్య విధిక్రమ:, కథం కథయతం దేవ యథాశాస్త్ర ప్రచోదితమ్.
ఏవం బ్రువాణాం తాం దేవీ మువాచ మునిపుంగవ:, మాసే భాద్రపదేఽష్టమ్యాం శుక్లపక్షే సమాహిత:.
క్షౌమై: కార్పాసకైర్వాపి యథారుచిసుశోభనై:, హస్తేబద్ధ్వా ప్రతిసరం హ్యేకవింశతి తంతుభి:,
ఉపోష్య రజనీం తాంతు కృత్వా బ్రాహ్మణభోజనం, తదారభ్య ప్రకర్తవ్య మమావాస్యావధి వ్రతమ్.
నిత్యం ప్రాత స్సముత్థాయ కృత్వాపూజాం ప్రయత్నత:, కేదార దేవపూజాం తు కుర్యాదపి విశేషత:.
వివిక్తే శ్శుచిదేశేతు ధాన్య రాశిం నిధాయచ, తస్యోపరినిధాయాథ పూర్ణకుంభం సుశోభనం.
సంవేష్ట్య సూత్రజాలైశ్చ హ్యేకవింశతి సంఖ్యకై:, క్షౌమేన వా దుకూలేన కార్పాసే నాపి వేష్టయేత్.
నవరత్నాని వా తస్మిన్ సువర్ణం వా తథాఫలం, నిధాయ గంధపుష్పాద్యైరర్చయిత్వా యథావిధి:
త్రిస్సప్తసంఖ్యకాన్ దేవీ బ్రాహ్మణాన్ వేదపారగాన్, సమాహూయ ప్రతిష్ఠాప్య పాదశౌచం విధాయ చ.
పూజయేదథ తాన్ సర్వాన్ పురోహిత పురస్సరాన్, తత: కేదారదేవస్య కుర్యా దావాహనం పున:.
ఆవాహ్య దేవం తత్రైవ ప్రతిష్ఠాప్య యథావిధి, చందనాగరు కర్పూర కస్తూరీ కుంకుమాన్వితాన్.
గంధాంశ్చ వివిధాన్ దేవీ పుష్పాణి వివిధానిచ, తాంబూలాని విచిత్రాణి వాసాంసి చ నివేదయేత్.
పుష్పైరభ్యర్చ్య విధివ ద్ధూపదీపాదిభి శ్శివం, గోధూమపిష్ట సంక్లిప్తా నేకవింశతిసంఖ్యకాన్.
అపూపాన్నష్ట మన్నం చ పాయసం గుడసంయుతం, దధ్యాజ్య మధుసంయుక్త మనేకై ర్వ్యంజనైర్యుతం.
ఫలైరనేకై స్సంపూర్ణం కదళీపనసామ్రకై:, సర్వా న్నివేద్య దేవాయ కృత్వాచాచమనీయకం.
తాంబులాం చ నివేద్యాథ స్తోత్రం కుర్యా ద్యథేప్సితం, కృత్వా దేవస్య పూజాం చ దేవి కేదారనాయకం.
యథాశక్తి సువర్ణాదీన్ బ్రాహ్మణేభ్య: ప్రదాయచ, వ్రతం సమాప్యవిధివ త్ప్రీణయస్వ త్రిలోచనం.
తత:ప్రీతో మహాదేవ: సర్వదేవ గణైస్సహ:, ఆగత్య స్వశరీరార్ధం భవత్యై దాస్యతి స్వయం.
ఏతద్భవానీ సుప్రీతా శ్రుత్వా గౌతమభాషితం, యథానిర్దిష్ట మృషిణా తథా సర్వం సమాచరేత్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తత:ప్రీత మనా భూత్వా భగవాన్ వృషభధ్వజ:. గతోదేవ గణైస్సార్థం స్వదేహార్థం దదౌ హర:,
తతో భవానీ సుప్రీతా శంకరార్థం సమేత్యచ, దేవం ప్రసాదయామాస లోకానాం హితకామ్యయా,
దేవప్రసాదాత్త్రైలోక్యే చరంత్వేత ద్వ్రతంజనా:. యోయం ప్రార్థయతే బుద్ధ్వా తత్సర్వం సమవాప్నుయాత్,
ఇతి ప్రసాదితో దేవ్యా భగవా నంబికాసఖ:. తథేత్యుక్త్వాసురగణై స్తత్రై వాంతర ధీయత,
తత శ్చిత్రాంగదోనామ గంధర్వ శ్శివభక్తిమాన్. వ్రతచర్యాక్రమం లేభే నందికేశ్వర పార్శ్వత:,
మనుష్యవిషయం ప్రాప్య వ్రతమేత ద్దిశామ్యహం. ఏవంసతు వినిశ్చిత్య జగామోజ్జయినీం పురీం,
వజ్రదంతాయ విధివ ద్దదౌ రాజ్ఞే వ్రతం సుధీ:. వ్రతమేత దనుష్ఠాయ స మహాన్ భవత్ప్రభు:,
తథాభూతే వైశ్యసుతే తస్యాంచ పురికన్యకే. ఏకాం పుణ్యవతీం ప్రాహు రన్యాం భాగ్యవతీం విదు:,
తే-కన్యే పితరం ప్రాప్య బభాషతే ప్రియంవచ:. మహత్కేదారదేవస్య వ్రతం కర్తుం ప్రసీద మే,
తాభ్యామేవం నిగదితే పితావై వాక్య మబ్రవీత్. వత్సే బ్రూత దరిద్రోఽహం కథమాసాద్యతే మయా.
సామగ్రీచాస్య నాస్త్యేవ యువాభ్యాం తద్విముచ్యతాం. ఇతిపిత్రా సమాదిష్టే కన్యే పున రవోచతాం,
అనుజ్ఞాతే త్వయాతాత కర్తుమిచ్ఛావ సువ్రతం. త్వదనుజ్ఞా యత తమావయో: పరమం ధనం
ఇత్యుక్త్వా తేన వైశ్యేన కృతా జ్ఞేనాధ కన్యకే. కస్మింశ్చిద్రుచిరే దేశే వటవృక్ష సమాశ్రితే,
బద్ధ్వా ప్రతిసరం తత్ర చక్రాతేఽర్చాం యథావిధి, ఏతయో ర్భక్తిశీలేన తత్సామగ్రీం దదౌహర:,
వ్రతచర్యాం సమాసాద్య ప్రీత్యావై చక్రతుర్వ్రతం, తత:ప్రీతో మహాదేవ స్సాంబ: సన్నిహితోఽభవత్,
సతయో: కన్యయో: ప్రీతో రూపమప్సరసాం దదౌ. అనంతమాయురైశ్వర్యం దత్వాసోఽంతర్హితో భవత్,
అథపుణ్యవతీం వవ్రే రాజా హ్యుజ్జయినీపతి:. అపరాం చోళభూపాలో నామ్నా భాగ్యవతీం తథా,
ద త్త్వాత్మజే తదా వైశ్యో సమృద్ధో న్యవసత్సుఖం. సామ్రాజ్య సంపదం ప్రాప్య పుత్రాన్ లబ్ధ్వా మహౌజస:,
తే సుతే పితరం హృష్టం చక్రాతే మాతరం తథా. అథభాగ్యవతీ నామ మైశ్వర్య మదమోహితా.
కాలేగతే బహుతిథే వ్రతమేత న్ముమోచ సా. సౌభాగ్యహీనాపుత్రేణ సహభర్త్రా వివాసితా,
వనసంచార ఖిన్నాహి జగామ శబరాలయం. తత: పుత్రం సమాహూయ వాక్యమేతదువాచ సా,
ఉపయేమే స్వసారం మే జ్యేష్ఠా ముజ్జయినీపతి:. తాం దృష్ట్వా ధనమాదాయ శీఘ్రమాగచ్ఛ పుత్రక,
ఇతి మాతుర్వచ: శ్రుత్వా జగామోజ్జయినీంపురీం. గత్వా నివేదయామాస పుణ్యవత్యై సపుత్రక:,
మాతుర్వివాసనం రాజా ద్వనవాసం చ దుస్సహం. తత: పుణ్యవతీ శ్రుత్వాదదౌ తస్మై మహద్ధనం,
ధనమాదాయ సుప్రీత: ప్రియయా మాతరం ప్రతి. గచ్ఛన్మార్గే హృత:సో భూదేవే నాదృశ్యరూపిణా,
పునర్గత్వా ధనంగృహ్య గచ్ఛతే స్తస్య తద్ధనం, జహారేశో జగాదైనం నితరాం దీనమానసం,
గచ్ఛ భాగవ్యతీపుత్ర మా విషాదం వృథాకదా:. అయోగ్యం భవతో హ్యేతద్వ్రతంమే చరతాం ధనం,
ఇతిశ్రుత్వా వచస్తస్య కిమేతదితి విస్మిత:. పుణ్యవత్యై జగాదైతత్ పునర్గత్వా సుతస్తదా.
సా తద్విజ్ఞాయనిపుణా కారయామాస తద్వ్రతం. భగిన్యాచ యథాపూర్వం క్రియతా మిత్యువాచహా,
వ్రతాంతే ధనమాహృత్య గచ్ఛన్ పూర్వహృతం ధనం సంప్రాప్యతత్తదేకాంతే ప్రీత: స్థిత్వా మహద్ధనం,
ఆదాయమహతీం సేనాం గజాశ్వరథ సంకులాం. జగామ కాంచీం నగరీం పిత్రా ప్రత్యుద్గతోబలీ,
మాతాపిత్రచ సహిత శ్చిరకాల మవర్ధత. తదాప్రభృతిమాతాచ చకార వ్రత మాదరాత్,
స చ చోళ నృప: ప్రీత: తదా ప్రభృతి తద్వ్రతం. యథోక్తేన విధానేన య:కరో దప్సితాం లభేత్,
ఇతి వ్రతస్య మాహాత్మ్యం యే శృణ్వంతి పఠంతివా. తేషామపి మహాదేవ: ప్రీతో భవతి సర్వదా,
ఆయుష్కరం పుష్టికరం శ్రీకరంచ యశస్కరమ్. వ్రతమేత త్సముద్దిష్టం గౌతమేన మహాత్మనా,
అత్మనో హితమాకాంక్ష న్వ్రతమేత త్సమాచరేత్, మహతీం సంపదం ప్రాప్య శివసాయుజ్యమశ్నుతే,
ఏవం విధ సంపత్కర వ్రతకల్పకథాదిషు జీవీస్వామీ సన్నుత శ్రీ ప్రకటితమి దంసత్యం ॥

ఇతి శ్రీస్కాందపురాణోక్త కేదారవ్రతకల్ప కథ సమాప్తమ్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కేదారేశ్వర వ్రత కథా ప్రారంభము

సూతపౌరాణికుండు శౌనకాది మహర్షులం గాంచి యిట్లనియె. ఋషి పుంగవులారా! మానవులకు సర్వసౌభాగ్యముల గలుగంజేయునదియు, పార్వతీదేవిచే సాంబ శివుని శరీరార్థము పొందినదియునగు కేదారేశ్వర వ్రతమనున దొకటి గలదు. ఆ వ్రతవిధానమును వివరించెద వినుండు. దీనిని బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రాదులాచరించవచ్చును. ఈ వ్రతమును ఇరువదియొక్క మారులాచరించువారు సకల సంపద లనుభవించి పిదప శివసాయుజ్యము నొందుదురు.

ఓ మునిశ్రేష్ఠులారా! ఈ వ్రతమాహాత్మ్యమును వివరించెద వినుండు. భూలోకంబునం దీశాన్యభాగమున మెఱుపుగుంపులతో గూడియున్న శరత్కాల మేఘములంబోలు నిఖిలమణివిచిత్రంబైన శిఖరములచేతను, పలుతెఱంగులైన లతావిశేషములచేతను, బహువిధములగు పుష్ప ఫలాదులచేతను, నానావిధములైన పక్షులచేతను మరియు ననేకములైన కొండకాలువలచేతను వ్యాప్తంబయి సాలతమాల రసాలహింతాల వకుళాశోక చందన దేవదారు నారికేళామ్రపనస నాగపున్నాగ చంపకాది వృక్షములచేతను, నానాతరు విశేషములచేతను భాసిల్లునట్టి యుద్యాన వనములచేత ప్రకాశించుచు నిఖిల కల్యాణప్రదంబై సర్వజన నమస్కృత్యంబై కైలాసమని పేర్కొనంబడిన ఒక పర్వతశ్రేష్ఠము గలదు.

అంత షడ్గుణైశ్వర్య సంపన్నులును, మహామహనీయులు నగు యోగులచేతను, సిద్ధగంధర్వ కిన్నర కింపురుషాదులచేతను సేవింపబడి, మనోహరంబైయున్న యా పర్వత శిఖరమందు జగత్కర్తయైన పరమేశ్వరుండు ప్రమథగణములచే పరివేష్టింపబడి భవానీ సమేతుండై సకల దేవముని బృందములచేత నమస్కరింపబడుచు ప్రసన్నుండై కూర్చుండి యొక సమయమున చతుర్ముఖాది దేవతల కందరికి దర్శనమిచ్చెను.

అంత సూర్యాగ్ని పవనులు, నక్షత్రయుక్తుండయిన నిశాకరుండును, మరియు నింద్రాది దేవతలును, వసిష్ఠాది మహర్షులును, రంభ మొదలగు అప్సరసలును, బ్రాహ్మి మొదలగు సప్తమాతృకలును, సేనానియు, గణపతియును, దత్స్వారూప్యమును బొంది యున్న నంది భృంగి మొదలగు ప్రమథ గణములును దన్ను పరివేష్ఠించి కొలుచుచుండ నట్టి భవానీవల్లభుని యత్యద్భుతంబగు సభయందు నారదుడు మొదలగు దేవగాయకులు స్వామి అనుజ్ఞవడసి గానము చేసిరి. అట్టి రమణీయంబును శ్రావ్యంబునగు గానము ప్రవర్ధిల్లుచుండగా ఘృతాచీ మేనకాదులు వీణాది చతుర్విధ వాద్యములతో, లయలతో కూడిన నృత్య మొనర్చిరి.

అప్పుడా వేల్పు బానిసలలోన మిక్కిలి సొగసుకత్తెయగు రంభ నిఖిల సురబృందములయొక్క యుల్లములు రంజిల్లునటుల నాట్యమొనరించెను. ఆ సమయమున భృంగిరిటి యనెడి భక్తవరుండు ఆ స్వామి సన్నిధియం దాయనకు ప్రీతి కలుగునట్లుగా వికట నాట్యము చేయగా అప్పుడు సకల దేవతలకు మిక్కుటమైన హాస్యము జనించెను.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అటువంటి ఆశ్చర్యంబగు హాసముల వలన నప్పుడా పర్వత గుహలు నిండునటుల గొప్ప కలకల ధ్వని కలిగెను.

ఇట్లు హాస్యము విస్తరిల్లుచుండ సర్వేశ్వరుండగు శంకరుండు ఆ భృంగిరిటినిం జూచి నీచేత మిగుల హర్షప్రవర్ధంబైన నాట్యము చేయబడెనని సెలవిచ్చి ముదంబంది యా భక్తుని అనుగ్రహించెను. అంతట నా భృంగిరిటికి శివానుగ్రహంబు గలుగుటం చేసి యతండు ప్రీతుండై సకల విబుధులచే గౌరవింపబడి సమాహితచిత్తుండై వినయంబుతో గూడి, యా పార్వతీదేవిని వదలి, ఈశ్వరునికి మాత్రము ప్రదక్షిణ నమస్కారము లొనరించెను. అప్పుడు పార్వతి చిరునగవుతో గూడినదై తన పతియగు న పరమేశ్వరుని వీక్షించి "ఓ స్వామీ! ఈ భృంగిరిటి నన్ను విడిచి మీకు మాత్రమే ప్రదక్షిణము నాచరించుటకు కారణమేమి! విన వేడుకగా నున్నది. ఆనతీయవే" యని వేడగా నా సదాశివుడు "ఓ ప్రియురాలా! చెప్పెద వినుము. పరమార్థ విదులగు యోగు లకు నీవలనం బ్రయోజనంబు లేమింజేసి, నాకు మాత్రమే నమస్కరించె"నని చెప్పెను.

ఆ మాటలకు పరమేశ్వరి మిగుల వ్రీడనుపొంది, భర్తయందున్న తన శక్తి నాకర్షిం చగా నాస్వామి త్వగ స్థ్యావశిష్ట మా త్రావయవుండాయె. అంత నాదేవియు సారోహను రాలై వికటురాలాయెను. పిదప నాదేవి కోపించి దేవతలచేత నూరడింపబడినదైనను, కైలాసమును వదలి తపం బొనరించుటకు బహువిధంబులగు సింహ శరభ శార్దూల గజమృగాదులచే సేవింపబడునదియు నిత్యవైర ముడిగియున్న పన్నగ గరుడాది సకల జంతువులచే నిబిడంబగు నదియు, నానావిధ వృక్షలతా గుల్మాది భూయిష్టంబయి ఋషిశ్రేష్ఠ సేవితంబై సర్వాభీష్టప్రదంబై యొప్పుచున్న గౌతమాశ్రమమును ప్రవేశించెను.

అంత నా గౌతముండు వన్యంబులై హోమయోగ్యంబులగు సమిత్కుశ ఫలాదు లను సంగ్రహించుకొని వనమునుండి వచ్చునెడ దన యాశ్రమ భాగమున వెలుగుచున్న ప్రకాశమును జూచి ఋష్యాశ్రమం బగునిది ఇట్లు శోభిల్లుచున్నదేమా యని విస్మయం బంది దత్కారణము చింతించుచు ఆశ్రమము ప్రవేశించి తామర రేకులవంటి కన్నులు గలిగి యలంకృతురాలై యున్న యా మహేశ్వరిం గనుగొని "పూజ్యురాలవైన ఓ భగవతీ! నీ విచ్చటి కేతెంచుటకు కారణంబే" మని అడుగగా, నా దేవియు ఆ జడదారికి తన విషాద కారణమును వచించి నమస్కరించి, "ఓ మునీశ్వరా! ఏ వ్రతము యోగులకు సమ్మతమైనదో, యే వ్రతానుష్ఠానముచేత శంకర దేహార్థము నాకు ఘటించునో అటు వంటి వ్రతము నుపదేశింపుము" అనగా ఆ మహర్షి సకల శాస్త్రపురాణావలోకనం బాచరించి యాప్సితార్థప్రదంబగు శ్రీమ త్కేదార నామకంబయిన ఉత్తమ వ్రతము నాచరింపుమని ఉపదేశించెను. అంత నా దేవియు నావ్రతానుష్ఠానక్రమము ఆనతీయవే యని వేడగా ఇటులని చెప్పదొడంగెను.

"అమ్మా! భాద్రపద శుక్లాష్టమియందు శుద్ధమనస్కురాలవై మంగళకరములగు నేకవింశతి తంతువులచేత హస్తమునందు ప్రతిసరమును ధరించి, పూజించి, యా దినమందు ఉపవాస మొనరించి, మరునాడు బ్రాహ్మణ భోజనము చేయించి, అది మొదలు అమావాస్య వరకు నీవ్రతము నిటుల సలుపుచు ప్రతిదినము నందును

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీమత్కేదార దేవు నారాధింపవలయును. మరియు నింటియందు శుభ్రంబగు ఒక ప్రదేశమున ధాన్యరాశిలో పూర్ణకుంభము నుంచి, ఇరువదియొక్క సూత్రములచేత జుట్టి, పట్టుపుట్టములచేత కప్పియుంచి, నవరత్నములు గాని శక్తికొలది సువర్ణమును గాని ఉంచి గంధపుష్పాక్షతలచే నర్చించి ఇరువదియొక్కమంది బ్రాహ్మణులను పిలిపించి పాదప్రక్షాళనాది కృత్యము లాచరించి కూర్చుండ నియోగించి, అచట ఆ కేదార దేవుని ప్రతిష్ఠింపజేసి చందనాగరు కస్తూరీ కుంకుమాదులను, శ్రీగంధమును, నానావిధ పుష్పములను తాంబూలములను వస్త్రములనుంచి నివేదన మొనరించి, యథాశాస్త్రముగ ధూపదీపాదులచే నర్చించి, ఏకవింశతి సంఖ్యాకంబులయిన చోష్యలేహ్యాదులను కదళీ పనసామ్రాది ఫలములను నైవేద్యముజేసి, తాంబూలము లొసంగి, చక్కగా స్తోత్రముజేసి, బ్రాహ్మణులకు యథాశక్తి దక్షిణలిచ్చి వ్రతమును లెస్సగా ననుష్టించి ఈశ్వరునకు మనస్సంతుష్టి చేసినయెడల, యా వృషభధ్వజుండు ప్రీతుండై నీవు కోరిన వరము లియ్యగలడు" అని వచించిన నా కాత్యాయినియు నటులేయగుగాక! యని ఆచరించెను.

అంత పరమశివుండు సంతుష్టాంతరంగుడై అచటికి దేవగణముల తోడం జని "నా శరీరార్ధమును నీకు ఇచ్చెద"నని ఇవ్వగా, నా పార్వతీదేవి యుప్పొంగి శంకర దేహార్ధమును బొంది లోకానుగ్రహము జేయదలంచి దన పతియగు పరమశివునితో "నీవ్రతము నాచరించువారలకు సకలాభీష్టసిద్ధి గలుగునటుల అనుగ్రహించితిరేని ఎల్ల వారు నాచరింతు"రనగా, నటులే యగుగాక యని అంగీకరించి శివుడు సురసంఘములతో కూడ నచ్చట నంతర్హితుండయ్యె.

మరి కొంతకాలమునకు శివభక్తి యుక్తుండగు చిత్రాంగదుండను గంధర్వుండు నందికేశ్వరుని వలన నావ్రతచర్యా క్రమంబెరిగి మనుష్య లోకమునకుంజని వారలకు ఉపదేశింప వలయునను నిచ్ఛగలవాడై యుజ్జయినీ పట్టణమును జేరి వజ్రదంతుడను రాజునకు ఆ వ్రతమును ఉపదేశింప, అతడు ఆ వ్రతమును కల్పోక్తప్రకారంబుగ నాచరించి సార్వభౌముండాయెను.

మరికొంత కాలమునకు నా పట్టణమున నున్న వైశ్యునకు పుణ్యావతియు, భాగ్యవతియు నను నిరువురు కుమార్తెలు గలిగిరి. వారిద్దరును తండ్రిదగ్గరకు బోయి కేదార వ్రతమాచరించుట కానతీయుమని వేడగా నతడు "అమ్మా! నేను మిగుల దరిద్రుడను. మీరా తలంపు మాను"డనగా "ఓ తండ్రీ! నీయనుజ్ఞయే మాకు పరమధనంబుగాన ఆనతీయు"మని సెలవు పుచ్చుకొని ఒక వటవృక్షమువద్ద కూర్చుండి ప్రతిసరము గట్టికొని యథావిధిగా పూజింప వారల భక్తికి మెచ్చి ఈశ్వరుడు వలయు సామగ్రిని ఇచ్చెను.

అంతట వారలు చక్కగా వ్రతము నాచరించుట వలన ఆ మహాదేవుండు ప్రీతుండయి ఆ కన్యలకు ఆయురారోగ్య ఐశ్వర్యములను, దివ్యరూపంబుల నొసంగి అంతర్ధానుండాయెను.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పిమ్మట నావ్రత మాహాత్మ్యము వలన నుజ్జయినీ పట్టణమును నేలుచున్న రాజు పుణ్యవతియను కన్యను, చోళ భూపాలుడు భాగ్యవతియను కన్యను పాణిగ్రహణం బొనర్చికొనిరి. అందువలన నావైశ్యుండు ధనసమృద్ధి గలిగి సామ్రాజ్య సంపదలను, పుత్రులను బొంది సుఖమున నుండెను.

కొన్నినాళ్ల పిదప - రెండవదియైన భాగ్యవతి అనునది ఐశ్వర్య మదమోహితురాలై కొంత కాలమునకు నా వ్రతమును విడిచెను. అందువలన భాగ్యహీనురాలై పుత్రుని తోడ పెనిమిటిచేత వెడలనంపబడి అడవిలో తిరిగి సంచారఖిన్నురాలై ఒకబోయవాని యిల్లు చేరెను. అచ్చట పుత్రుని జూచి "నాయనా! నా అక్కయగు పుణ్యవతిని ఉజ్జయినీ పురపు రాజు వివాహమాడి యున్నవాడు. నీ వచ్చటికిపోయి మన సంగతి నెఱింగించి బ్రతుకు తెరువునకై తగినంత ధనము తీసికొని శీఘ్రముగా ర"మ్మనగా నతండు ఆ పట్టణమునకు పోయి పెద్ద తల్లితో తన తల్లియొక్క దుస్సహంబగు కష్టమును దెలుపగా నా పుణ్యవతియు నతని చేతికి విస్తారముగ ధనము నిచ్చెను.

అంత నాతడా ధనమును తీసికొని వచ్చుచుండగా, మార్గమున నదృశ్యరూపుం డైన ఆ దేవుని వలన నాధనం బపహరింప బడగా, నతడు మరల పెదతల్లి కడకేతెంచి ఆ వృత్తాంతమును విన్నవించి మరికొంత ధనము సంగ్రహించుకొని వచ్చెను. ఆ ధనము గూడా హరింపబడగా దోదూయమానసుండై నిలువంబడియున్న వానితో ఈశ్వరుం డదృశ్యుండై "ఓ చిన్నవాడా! వ్రతభ్రష్టులకు నీధనంబు గ్రహింప నలవికాని' 'దని చెప్పెను. ఆ మాటలు విని విస్మయంబంది, ఆ చిన్నవాడు మరల ముందువలెనే ఉజ్జయినీ పట్టణమునకుం జని ఈశ్వరోక్తంబగు వృత్తాంతమును పెదతల్లికి దెలుపగా నా పుణ్య వతి ఆలోచించి పుత్రునిచేత కేదార వ్రతంబు నాచరింపజేసి తన చెల్లెలు కూడ వ్రత మాచరించు నటుల చెప్పవలయునని చెప్పి, ధనము నొసంగి పంపెను.

అతండు బయలుదేరి వచ్చునెడ మార్గంబున నప్రయత్నముగ ముందు గోలు పోయిన ధనమంతయు స్వాధీనమైనందున సంతోషించి, సర్వమునూ గ్రహించుకుని కాంచీపట్టణము ప్రవేశించు సమయంబున చతురంగ బలములతోడ అతని తండ్రి ఎదుర్కోలుగా వచ్చి, ఆ బాలునీ అతని తల్లినీ కూడా వెంట బెట్టుకొని తన పట్టణము నకుం జనియె. అంతట నా రాకుమారుడు తలిదండ్రులతో గూడి సుఖముగా నుండెను.

పిమ్మట తల్లియగు భాగ్యవతియును తండ్రియగు చోళరాజును నదిమొదలు ఈ వ్రతము నాచరించుచు అవిచ్ఛిన్నంబగు సకల సంపద లనుభవించుచుండిరి.

ఎవ్వరైనను యథోక్తప్రకారము నీవ్రతమాహాత్మ్యమును భక్తియుక్తులై వినిన, జదివిన అట్టివారలందరును శ్రీమహాదేవుని అనుగ్రహమువలన ననంతంబులగు ఆయురారోగ్య యైశ్వర్యంబులను బొంది సుఖంబు లనుభవించి శివసాయుజ్యమును బొందుదురని గౌతమమహాఋషిచే జెప్పబడెనని సూతుండు శౌనకాదులకు జెప్పినట్లుగా శ్రీవ్యాసభట్టారకుడు స్కాంద పురాణమునం దభివర్ణించెను.

కేదారేశ్వర వ్రతకథ సమాప్తము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

రథసప్తమీ వ్రతకల్పము

అస్యాస్నానవిధిరుక్త్వా తచ్చ అరుణోదయ వ్యాపిన్యాం కార్యం తదుక్తం మదనరత్నే స్మృతిసంగ్రహే ॥

శ్లో॥ సూర్యగ్రహణ తుల్యాసా శుక్లామాఘస్యసప్తమీ
అరుణోదయ వేళాయాం స్నానంతత్ర మహాఫలం ॥
మాఘేమాసి సితేపక్షే సప్తమీ కోటి పుణ్యదా
కుర్యాత్స్నానార్ఘ్య దానాభ్యామాయు రారోగ్యసంపదః ॥
దినద్వయే అరుణోదయ వ్యాప్తే పూర్వైవగ్రాహ్యా
సౌవర్ణే రాజతేతామ్రే భక్ష్యాలోహమయే తథా ॥
తైలేనవ ర్తిర్దాతవ్యా మహాపాత్రేతురంజితా
సమాహితమనాభూత్వా దీపం శిరసి ధారయేత్ ॥
భాస్కరంహృదయేధ్యాత్వా చేదంమంత్రముదీరయేత్

మం॥ నమస్తేరుద్ర రూపాయరసానాంపతయే నమః
అరుణార్క నమస్తేస్తు హరిదశ్వ నమోస్తుతే ॥

శ్లో॥ జలేప్రదీపాన్ సంస్థాప్య సంతర్ప్య పితృదేవతా
లోలార్కరథసప్తమ్యాం స్నాత్వాగంగాదిసంగమే
సప్తజన్మకృతైర్పాపైర్ముక్తిర్భవతి తక్షణాత్ ॥

అత్రగర్గః ॥ షష్టీసప్తమ యోగేవా రథారూ ఢాంశుమాలినః
యోగోయం పద్మకోనామ సహస్రార్కగ్రహైస్సమః ॥

(ఏ రోజున అరుణోదయ కాలంలో సప్తమీతిథి ఉందో, ఆరోజునే స్నానాన్నీ, రథసప్తమీ వ్రతాన్నీ చేయాలి. ఒకవేళ రెండు రోజులలోని అరుణోదయాలలోనూ సప్తమి ఉంటే, మొదటిరోజే రథసప్తమిగా భావించాలి. షష్ఠినాడు ఒంటిపూట భోజనంతో ఉండి, సప్తమినాడరుణోదయాన్నే స్నానంచేసి, సువర్ణ-రజత-తామ్ర-లోహ పాత్రలలో దేనిలోనైనా తైలంపోసి దీపం వెలిగించి, సూర్యప్రతిమని లిఖించి, షోడశోపచారాలతోనూ పూజించాలి. ఆపుణ్యకాలం సంక్రాతీ పుణ్యకాలం వంటిది. అలాంటి పుణ్యకాలంలో గంగాది నదులలో దీపాలని వదిలి, పితృతర్పణం మొదలైనవి ఆచరించి, సూర్యోపాసన చేసినవారికి - గత ఏడు జన్మలలో చేసిన పాపాలూ కూడా తొలగిపోతాయి. షష్ఠీ సప్తమీ యోగము 'పద్మకం' అని చెప్పబడుతోంది. ఇటువంటి యోగం వేయిసూర్య గ్రహణాలతో సమానమని గర్గ మహామునిచే బోధించబడింది)

అత్రవ్రతే షష్ఠ్యామేకభుక్త్యం కృత్వా సప్తమ్యామరుణోదయ వేళాయాం -
శిష్టాచారాత్ సప్తార్కపర్ణానిసప్తబదరీ పత్రాణివాశిరసినిధాయ ॥
స్నానంకార్యం -

Sri Vidyabharathi Book Centre, Sringeri

తత్రమంత్రం ॥ "యదాపన్మత్కృతం పాపం మయాజన్మసు జన్మసు,
తన్మే రోగంచ శోకంచ మాకరీహన్తు సప్తమీ ॥

ఏతజ్జన్మకృతం పాపం యచ్చజన్మాంతరార్జితం
మనోవాక్కాయజం యచ్చ జ్ఞాతాజ్ఞాతే చయేపునః -
ఇతి సప్తవిధం పాపం స్నానాన్మే సప్తసప్తికే
సప్తవ్యాధి సమాయుక్తం హరమాకరి సప్తమి ॥
స్నానానంతర మర్ఘ్యంచ దాతవ్యం మంత్రపూర్వకం ॥

మంత్రం: సప్తసప్తివహప్రీత సప్తలోక ప్రదీపన,
సప్తమీ సహితో దేవ గృహాణార్ఘ్యం దివాకర॥
సప్తసప్త మహాసప్త సప్త ద్వీపావసుంధరా,
సప్తార్క పర్ణాన్యాదాయ సప్తమ్యాం స్నానమాచరేత్ ॥
జననీత్వంహి భూతానాం సప్తమీ సప్తసప్తికే
సప్తవ్యాహృతికే దేవి నమస్తే సూర్యమాతృకే ॥
ప్రార్థనా । ఇతి స్నానవిధిః । అనే నైవతు మంత్రేణ పూజయేచ్చ దివాకరం;
కృత్వాషోడశధా పూజన్ సప్తాశ్వరథమండలే ॥

స్నానానంతరం ఆచమనాది దేశకాలకీర్తనాన్తే
మమ శ్రీసూర్యనారాయణప్రీతిద్వారా ఇహ జన్మని జన్మాన్తరే చ
అఖణ్డసౌభాగ్య పుత్రపౌత్ర ధనధాన్యాది మనసీప్సితకామనాసిద్ధయే
శ్రీసూర్యనారాయణ పూజాం కరిష్యే - ఇతి సంకల్ప్య,
కలశార్చన గణపతిపూజన సంభారప్రోక్షణాన్తే
రక్తచన్దనేన రథారూఢం సూర్యం విలిఖ్య
తస్మిన్ సూర్యయన్త్రేవా - ధ్యేయః -
సదా సవితృమణ్డల మధ్యవర్తీ నారాయణః సరసిజాసనసన్నివిష్టః,
కేయూరవాన్మకరకుణ్డలవాన్ కిరీటీ హారీ హిరణ్మయవపుర్ధృతశఙ్ఖచక్రః,
ఇతి సూర్యం ధ్యాత్వా పద్మాసనః పద్మకరః పద్మగర్భసమద్యుతిః,
సప్తాశ్వరథసంస్థశ్చ ద్విభుజః స్యా త్సదా రవిః, ఇత్యావాహనాది
షోడశోపచారానర్పయేత్, నైవేద్యార్థం తత్రైవపాయసం నిర్మాయార్పయతీత్యాచారః.
పూజాన్తే, నమః సవిత్రే జగదేకచక్షుషే జగత్ప్రసూతిస్థితినాశ హేతవే,
త్రయీమయాయ త్రిగుణాత్మధారిణే విరించినారాయణ శంకరాత్మనే.
ఇతి నత్వా, రక్తాక్షతమాల్యోపేతాన్యర్ఘ్యాణి దద్యాత్, సప్తసప్తి ... వాకర.
ఇతి మన్త్రేణాథవా మిత్రాయ నమ ఇదమర్ఘ్యం సమర్పయామి.
ఏవం రవయే ఇదమ ... యామి సూర్యాయ ఇదమ్... యామి, భానవే ఖగాయ.
పూష్ణే హిరణ్యగర్భాయ. మరీచయే ఆదిత్యాయ సవిత్రే. అర్కాయ భాస్కరాయ ఇదమ్.
ఇతి. ఏకచక్రో రథోయస్య దివ్యః కనకభూషితః, సమే భవతు సుప్రీతః పద్మహస్తో
దివాకరః, ఆవాహనమ్ ... యస్యస్మృత్యాచ ... ఇత్యాదిపూజాం సమాపయేత్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ సూర్యాష్టోత్తర శత నామావళి (శ్రీమదథర్వణ రహస్యే)

ఓం అరుణాయ నమః
ఓం శరణ్యాయ నమః
ఓం కరుణారససిన్ధవే నమః
ఓం అసమానబలాయ నమః
ఓం ఆర్తరక్షకాయ నమః
ఓం ఆదిత్యాయ నమః
ఓం ఆదిభూతాయ నమః
ఓం అఖిలాగమవేదినే నమః
ఓం అచ్యుతాయ నమః
ఓం అఖిలజ్ఞాయ నమః 10
ఓం అనన్తాయ నమః
ఓం ఇనాయ నమః
ఓం విశ్వరూపాయ నమః
ఓం ఇజ్యాయ నమః
ఓం ఇన్ద్రాయ నమః
ఓం భానవే నమః
ఓం ఇన్దిరామన్దిరస్థాయ నమః
ఓం వన్దనీయాయ నమః
ఓం ఈశాయ నమః
ఓం సుప్రసన్నాయ నమః:20
ఓం సుశీలాయ నమః
ఓం సువర్చసే నమః
ఓం వసుప్రదాయ నమః
ఓం వసవే నమః
ఓం వాసుదేవాయ
ఓం ఉజ్జ్వలాయ నమః
ఓం ఉగ్రరూపాయ నమః
ఓం ఊర్ధ్వగాయ నమః
ఓం వివస్వతే నమః
ఓం ఉద్యత్కిరణజాలాయ నమః:30
ఓం హృషీకేశాయ నమః
ఓం ఊర్జస్వలాయ నమః
ఓం వీరాయ నమః
ఓం నిర్జరాయ నమః
ఓం జయాయ నమః
ఓం ఊరుద్వయాభావరూప యుక్తసారథయే నమః
ఓం ఋషివన్ద్యాయ నమః
ఓం రుగ్ఘన్త్రే నమః
ఓం ఋక్షచక్రచరాయ నమః
ఓం ఋజుస్వభావచిత్తాయ నమః:40
ఓం నిత్య స్తుత్యాయ నమః
ఓం ఋకారమాతృకా వర్ణరూపాయ నమః
ఓం ఉజ్జ్వల తేజసే నమః
ఓం ఋక్షాదినాథమిత్రాయ నమః
ఓం పుష్కరాక్షాయ నమః
ఓం లుప్తదన్తాయ నమః
ఓం శాన్తాయ నమః
ఓం కాన్తిదాయ నమః
ఓం ఘనాయ నమః
ఓం కన త్కనకభూషాయ నమః:50
ఓం ఖద్యోతాయ నమః
ఓం లూనితాఖిలదైత్యా నమః
ఓం సత్యానన్దస్వరూపిణే నమః
ఓం అపవర్గ ప్రదాయ నమః
ఓం ఆర్తశరణ్యాయ నమః
ఓం ఏకాకినే నమః
ఓం భగవతే నమః
ఓం సృష్టిస్థిత్యంతకారిణే నమః
ఓం గుణాత్మనే నమః
ఓం ఘృణిభృతే నమః
ఓం బృహతే నమః 60
ఓం బ్రహ్మణే నమః
ఓం ఐశ్వర్యదాయ నమః
ఓం శర్వాయ నమః
ఓం హరిదశ్వాయ నమః
ఓం శౌరయే నమః
ఓం దశదిక్సంప్రకాశాయ నమః
ఓం భక్తవశ్యాయ నమః
ఓం ఓజస్కరాయ నమః
ఓం జయినే నమః 70
ఓం జగదానన్దహేతవే నమః
ఓం జన్మమృత్యుజరావ్యాధి వర్జితాయ నమః
ఓం ఉచ్చస్థానసమారూఢ రథస్థాయ నమః
ఓం అసురారయే నమః
ఓం కమనీయకరాయ నమః
ఓం అబ్జవల్లభాయ నమః
ఓం అన్తర్బహిఃప్రకాశాయ నమః
ఓం అచిన్త్యాయ నమః
ఓం ఆత్మరూపిణే నమః
ఓం అచ్యుతాయ నమః 80
ఓం అమరేశాయ నమః
ఓం పరస్మైజ్యోతిషే నమః
ఓం అహస్కరాయ నమః
ఓం రవయే నమః
ఓం హరయే నమః
ఓం పరమాత్మనే నమః
ఓం తరుణాయ నమః
ఓం వరేణ్యాయ నమః
ఓం గ్రహాణాంపతయే నమః:90
ఓం భాస్కరాయ నమః
ఓం ఆదిమధ్యాన్తరహితాయ నమః
ఓం సౌఖ్యప్రదాయ నమః
ఓం సకలజగతాంపతయే నమః
ఓం సూర్యాయ నమః
ఓం కవయే నమః
ఓం నారాయణాయ నమః
ఓం పరేశాయ నమః
ఓం తేజోరూపాయ నమః 100
ఓం శ్రీం హిరణ్యగర్భాయ నమః
ఓం హ్రీంసంపత్కరాయ నమః
ఓం ఐం ఇష్టార్థదాయ నమః
ఓం సుప్రసన్నాయ నమః
ఓం శ్రీమతే నమః
ఓం శ్రేయసే నమః
ఓం భక్తకోటిసౌఖ్యప్రదాయినే నమః
ఓం నిఖిలాగమవేద్యాయ నమః
ఓం నిత్యానన్దాయ నమః
ఓం ఛాయా ఉషాదేవీసమేత శ్రీసూర్యనారాయణ స్వామినే నమః 110.

రథసప్తమీ వ్రతకల్పః సమాప్తః.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

రథసప్తమీ వ్రతకథారంభః

యుధిష్ఠిర ఉవాచ :-

కథంసా క్రియతే కృష్ణమనుష్యైః రథసప్తమీ చక్రవర్తిత్వ ఫలదాయాహిఖ్యాతా త్వయామమ ॥
కృష్ణఉవాచ ఆసీత్కామ్బోజవిషయే యశోవర్మానరాధిపః వృద్ధే వయసి తస్యా సీత్సర్వవ్యాధీయుతస్సుతః ॥2
తత్కర్మపాపంసోపృచ్ఛద్విద్వినీతం ద్విజపుంగవం సంప్రాహరాజన్ వైశ్యోయం కృపణః పూర్వజన్మని॥3
దదర్శన రథసప్తమ్యాం క్రియా మాణం వ్రతంనృప వ్రతదర్శన మాహాత్మ్య ద్యుత్పన్నో జఠరేతవ ॥ 4
ఆదాయ విభవేయశ్చా త్తస్మాత్సవ్యాధితో భవేత్ తదా సరాజా పప్రచ్ఛకిమేత త్సవిధీయతాం ॥ 5
యస్య సందర్శనా త్ప్రాప్తోలోభిస్తాని మనుత్తమం తదేవక్రియతాంరాజవ్రతసప్తమిసంజ్ఞితం ॥ 6
వ్రతంపాపహరం యేవచక్రవర్తిత్వ మాప్స్యతే

రాజోవాచ:-

బ్రూహివిప్రవ్రతం కృత్స్నం సంవిధానం సమంత్రకం॥ 7
రోగిణాంచ దరిద్రాణాం సర్వసంపత్ప్రదాయకం

ద్విజోవాచ :-

శుక్లపక్షేతు మాఘస్యసప్తమ్యా మామంత్రయేద్గృహీ 8
స్నానం శుక్లతి లైఃకార్యం నద్యాదౌ విమలేజలే వాపీకూప తటాకేతు విధితావర్ణధర్మతః 9
దేవాదీ న్పూజయిత్వాతు గత్వా సూర్యాలయం తతః సూర్యంసమ్య భ్యమస్య(?) త్యపుష్ప ధూపాక్షతైశ్శుభై 10
ఆగత్యభవనం పశ్చా త్పంచయజ్ఞాంశ్చ నిర్వహేత్ సభోజ్యాతిథిభృత్యాంచ బాలకా నాశ్రితాన్ స్వయం 11
విద్యమానే దినశ్రీయా ద్యాగతస్తైలవర్జితం రాత్రౌవిప్రాన్ సమాహూయ సర్వజ్ఞాన్ వేదపారగాన్ 12
సంపూజ్య నియమంకుర్యాత్సూర్యమాధాయ చేతసీ సప్తమ్యాంతు నిరాహారో భుక్త్వాభోగ వివర్జిత 13
భోక్ష్యేక్షమ్యం జగన్నాథ నిర్విఘ్నం తత్రమేకురు ఇత్యుచ్చార్యనృపశ్రేష్ఠ తోయంతోయేమ నిక్షిపేత్ 14
తతో విసృజ్య తంవిప్రం స్వ పేద్భూమావజితేంద్రియ తతఃపాత్రం సముత్థాయకృత్వా శౌచంశుచిర్నరః 15
కారయిత్వారథం కింకిణీం జ్వాలమాలినం సర్వోపస్కర సంయుక్తం రత్నై స్సర్వాంకచిత్రితం 16
కాంచనం రాజతంవారథంహయ సారథి సంయుతం తతో మధ్యాహ్న సమయేకృతస్నానా దిగ్గోపతీ 17
అతిర్వాగ్యిక్షపకస్తు పాషం డాలాపవర్జితః సౌరసూక్తం జపేత్ప్రాజ్ఞ ఆగచ్ఛే తస్యమాలయం 18
నివృత్యనిత్యకార్యాస్తుకృత్వా బ్రాహ్మణవాచనం వస్త్రమణ్డపకా మధ్యేస్థాపయేత్తం రథోత్తమమ్ 19
కుంకుమా సుగంధైవ చర్చయిత్వా సమన్తతః మాలాభిః పుష్పదీపైశ్చ సమన్తాత్పరివేష్టితం 20
ధూపేనాగరు మిశ్రేణ ధూపయిత్వాతః పరం రథస్థంపూజయేద్భానుం సర్వసమ్పూర్ణ లక్షణం 21
విత్తానుసారంవై విత్తశాఠ్యం వివర్జితః శాఠ్యాద్వ్రజతీవైకల్యం వైకల్యాద్విఫలం భవేత్ 22
తతో దేవంసమభ్య ర్చ్యసరథం సహసారథి పుష్పైర్ధూపై స్తథాగంధైర్వస్త్రాలఙ్కార భూషణైః 23
ఫలై ర్నానావిధైర్భక్తైః నైవేద్యైర్ఘృతపాచితైః పూజయేద్భాస్కరంభక్త్యాసమంత్రై రేభిః క్రమాత్ 24
"భానో దినకరాదిత్యమార్తాణ్డజగతాంపతే అపాంనిధే జగద్రక్షభూతభావన భాస్కర 25
ప్రణతార్తిహరాచింత్య విశ్వసంచరతాంవిభో విష్ణోహం సాధిభూతేశ ఆదిమధ్యాన్త భాస్కర ॥ 26
భక్తిహీనం క్రియాహీనం మంత్రహీనంచజగత్పతే ప్రసాదాత్తవసంపూర్ణమర్చనంయది హాస్తుమే" 27
ఏవం సమ్పూజయేద్దేవం ప్రార్థయే త్సుమనోగతం దదాతిప్రార్థితం భానుర్భక్త్యా సన్తోషితంనరైః 28
విత్తహీనోపి విధివ త్సర్వమేత త్ప్రకల్పయేత్ రథం సారథీం సాశ్వం వర్ణకై ర్భిన్న లేఖితమ్ 29
సౌవర్ణశ్చ త్రిధాభానుం యథాశక్త్యా వినిర్మితమ్ ప్రాగుక్తైవ విధానేన పూజయిత్వా సువిస్తరం 30

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

జాగరం కారయేద్రాత్రౌ గీతావాదిత్ర నిస్వనై: ప్రేక్షణీయైర్విచిత్రైశ్చ పుణ్యాఖ్యాన కధాదిభి: 31
రధయాత్రం ప్రవిశ్యేత భానోర్భావితసంశ్రియా అర్ధమీలిత నేత్రస్తువ యేతాం రజనీం బుధ: 32
ప్రభాతే విమలే స్నాత్వా కృత కృత్యస్తతో ద్విజాన్ తర్పయే ద్వివిధైరన్నై ర్దానైర్వస్త్రోప భూషణై 33
అశ్వమేధనతుల్యం తదితి బ్రహ్మవిదోవిదు: తతోదేయాని దానాని యధాశక్త్యావిచక్షణై: 34
రధస్తుగురవేదేయో యధోపస్కరసంయుత: సరక్త వస్త్రయుగళో రక్తధాతు సమన్విత: 35
ఏసంపూర్ణవ్రతో రాజాన్కిన్నాప్నోతి జగత్రయే తస్మాత్సర్వ ప్రయత్నేన కురుత్వం రధసప్తమీం 36
యేనారోగీ భవేత్పుత్ర స్తదీయోనృపసత్తమ వ్రతస్యాస్య ప్రభావేన ప్రసాదాద్భాస్కరస్యచ 37
భవిష్యతీ మహాతేజ మహాబలపరాక్రమ: భోగాన్సు విపులా న్రాజన్భుక్త్వా రాజ్యమకంటకం 38
దత్వాసా రధసప్తమ్యాం జాయతే మానవోత్తమ లభతేపుత్ర పౌత్రాంశ్చ సూర్యలోకం సపశ్యతీ 39
తత్రస్థిత్వా కల్పమేకం చక్రవర్తీ భవిష్యతి

కృష్ణ ఉవాచ:-

ఇతి సర్వంసమాఖ్యాయ తపోయుక్తో ద్విజోత్తమ: 40
యధాగతం జగామాసౌ నృపస్సర్వంచకారహ యధాదిష్టం ద్విజేంద్రేణ తత్తస్సర్వం బభూవహ 41
ఏవం చక్రవర్తిత్వం ప్రాప్తసా నృపనందన: శ్రూయతే యత్సమాంధాతా పురాణేషు పరంతప: 42
య ఇదం శృణుయాద్భక్త్యా శ్రావయేశ్చ యధావిధి: తస్యైవతుష్యతే భానుర్యర్చ త్యేవసు సంపద: 43
ఏవంవిధం రధవరం రధవాజియుక్తం హేమంచ హేమశతదీ ధితినాసమేతం 44
తద్యాచ్చ మాఘసిత సప్తమీవాసరే యోన: సర్వచక్రగతి రేవమ హీంభునక్తి: ॥ 45

రథసప్తమీ వ్రతకథ

యుధిష్టిరుడు శ్రీకృష్ణుని అడిగెను.

"ఓకృష్ణా! రథసప్తమినాడు చేయవలసిన విధివిధానము ననుసరించిన మనుష్యుడు భూలోకమున చక్రవర్తి కాగలడని నీవు చెప్పియుంటివి. అట్లు యెవ్వరి కైననూ ప్రాప్తించినదా?''

అనగా శ్రీకృష్ణుడిలా జవాబిచ్చెను.

"కాంభోజదేశమున యశోవర్తియను చక్రవర్తి యుండెను. ఆయన వృద్ధాప్యమున ఆయన కుమారులందరు సర్వరోగములచేత బాధపడుచున్న వారైరి. అట్టి కర్మ పరిపాకము యెందువలన గల్గెనో తెలుపవలసినదని ఒకానొక బ్రాహ్మణశ్రేష్ఠుని అడిగెను. అట్లడిగిన రాజుతో "ఓరాజా! వీరు వీరి పూర్వజన్మలో వైశ్యకులమున జన్మించి మిక్కిలి లోభులై యుండిరి. అందుచేత వీరిట్టి రోగములకు గురికావలసిన వారైరి. వారి రోగ నివారణకు రథసప్తమిరోజున జరుగు కార్యక్రమమును చూడవలెను. ఆవిధముగా నావ్రతము చూచినంత మాత్రమున దాని మాహాత్మ్యముచే వారి పాపములు పోవును. కాన, వ్యాధితో బాధపడువారిని గొనివచ్చి ఆ వ్రతవైభవము వారికి చూపవలెను'' అని బ్రాహ్మణుడు చెప్పగా, రాజు "అయ్యా! ఆవ్రతమెట్లు చేయవలెనో దాని విధివిధానమేమో తెలుపు''డని ప్రార్థించెను.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అందులకా బ్రాహ్మణుడు "ఓరాజా! ఏ వ్రతము చూచినంత మాత్రమున జడత్వము నశించిపోవునో ఆ రథసప్తమి అను పేరుగల వ్రతము సర్వులూ ఆచరించదగినది. ఆ వ్రత ప్రభావమున సకల పాపములూ హరించి, చక్రవర్తిత్వము గల్గును. ఆవ్రత విధానము తెలుపుచున్నాను శ్రద్ధగా వినుము.

మాఘమాసమందలి శుక్లపక్షమున వచ్చు షష్ఠి తిధి దినమున గృహస్తు యీవ్రతమాచరింతునని తలపవలెను. పవిత్ర జలములుగల నదులలోగాని, చెఱువునందుగాని, నూతియందుగాని తెల్లని నువ్వులతో విధివిధానముగా స్నాన మాచరించవలెను. ఇలవేలుపులకు, కులవేలుపులకు, యిష్టదేవతలకు మ్రొక్కి పూజించి అటుపిమ్మట సూర్యదేవాలయమునకు పోయి ఆయనకు నమస్కరించి, పుష్పములు, ధూపములు, దీపములు అక్షతలతో శుభప్రాప్తి కొరకు పూజించవలెను. పిదప స్వగృహమునకు వచ్చి పంచయజ్ఞము గావించి, అతిథులతో సేవకులతో, బాలకులతో భక్ష్యభోజ్యములు ఆరగించవలెను. ఆ దినమున తైలము శరీరమునకు పూసుకొని స్నానము చేయరాదు. ఆ రాత్రి వేదపారగులగు విప్రులను పిలిపించి, సూర్యభగవానుని విగ్రహాన్ని నియమము ప్రకారము పూజించి, సప్తమితిథి రోజున నిరాహారుడై, భోగములను విసర్జించవలెను. భోజనాలకు పూర్వము, "ఓ జగన్నాధుడా! నేను చేయబోవు ఈ రథసప్తమీ వ్రతమును నిర్విఘ్నముగా పరిసమాప్తి చేయించవలసినదిగా వేడుచున్నాను" అని వుచ్చరించుచు, తన చేతిలోగల జలమును, నీటిలో విడువవలెను. అట్లు నీటిని విడిచిపెట్టి, బ్రాహ్మణులు, తాను గృహమున నేలపై నారాత్రి శయనించి జితేంద్రియుడై యుండి, ఉదయమునలేచి, నిత్యకృత్యము లాచరించి శుచియై యుండవలెను. ఒక దివ్యమైన సూర్యరథాన్ని దీపమాలికలతోను, చిరుగంటలతోను,సర్వోపచారాలతోను తయారుచేసి-సర్వాంగములను రత్నాలు, మణులతో అలంకరించవలెను. బంగారుతోగాని, వెండితోగాని గుఱ్ఱాలను, రథసారధినీ, రథమునూ తయారుచేసి మధ్యాహ్నవేళ స్నానాదికములను నిర్వర్తించుకొనవలెను. వదరు బోతులను, పాషండులను, దుష్టులను విడిచిపెట్టి - ప్రాజ్ఞులు, సౌరసూక్త పారాయణ చేయుచుండగా నిజగృహము చేరవలెను.

పిమ్మట తన నిత్యకృత్యములను పూర్తిచేసుకొని స్వస్తి బ్రాహ్మణవాచకములతో వస్త్రమండప మధ్యభాగమున రథమును స్థాపించవలెను. కుంకుమతోను, సుగంధద్రవ్యములతోను, పుష్పములతోను పూజించి, రథమును పుష్పములతోను, దీపములతోను అలంకరించవలెను. అగరు ధూపము లుంచవలెను. రథమధ్యమున నున్న సూర్యుని సర్వసంపూర్ణముగా అర్చన చేయవలెను. ధనలోభము చేయరాదు. లోభియై ధనమును ఖర్చు చేయుటకు మనస్సంగీకరించనిచో వ్రతము వైఫల్యమును, దానివలన మనస్సు వికలత్వమును పొందును. పిమ్మట రథాన్నీ, రథసారధినీ అందుగల సూర్యభగవానునీ పుష్ప, ధూప, గంధ, వస్త్ర, అలంకార, భూషణాదులు - నానావిధ ఫలభక్ష్యాదులు గల నైవేద్యాలతో పూజించి యీ క్రిందివిధముగా దివాకరుని స్తోత్రము చేయవలెను.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

"ఓ భాస్కరా! దివాకరా! ఆదిత్యా! మార్తాండా! గ్రహాధిపా! అపాంనిధే! జగద్రక్షకా! భూతభావనా! భూతేశా! భాస్కరా! ఆర్తత్రాణ పరాయణా! హరా! అచింత్యా! విశ్వ సంచారా! విభో! హే విష్ణో! ఆదిభూతేశా! ఆదిమధ్యాన్త రహితా! భాస్కరా! ఓ జగత్పతే! భక్తిలేకున్నను, క్రియాశూన్య మయినను నేను చేసిన అర్చనకు నీ సంపూర్ణ కటాక్షమును చూపుము." పైవిధముగా మనస్సులో తాను వేడిన కోరికను సఫలీకృతం చేయవలెనని భాస్కరుని ప్రార్థించవలెను.

ధనహీనుడయినను, విధిప్రకారము అన్నికార్యములు చేయవలెను. రథము సారధి, గుఱ్ఱములు వివిధరకాల రంగులతో లిఖించిన బొమ్మలు, యేడు అయిన జిల్లేడు పత్రములతో సూర్యభగవానుని శక్తికొలదీ పూర్వము చెప్పినట్లు విధివిధానముగా పూజించవలెను. పురాణ, శ్రవణ - మంగళ గీతాలతో మంగళవాద్యాలతో ఆరాత్రి జాగరణచేసి, పుణ్యకథలను వినవలెను. పిమ్మట రథయాత్రకు బయలుదేరి సూర్యుని మనస్సున ధ్యానము చేయుచు అర్ధనిమీలిత నేత్రుడై చూడవలెను. ప్రాతఃకాలమున లేచి విమలుడై స్నానకృత్యము నిర్వర్తించుకొని బ్రాహ్మణులకు తృప్తిగా భోజనము పెట్టి, వివిధరత్నభూషణములతో, ధాన్యాదులతో, వస్త్రాలతో తృప్తిపరచవలెను. అట్లు చేసిన అశ్వమేధయాగము చేసిన ఫలము లభించును. అని బ్రహ్మవిదులు చెప్పిరి. పిమ్మట యధాశక్తి దానము నీయవలెను. ఈరథమును తమ పురోహితులయిన గురు దేవులకు రక్త (ఎర్రరంగు) వస్త్ర యుగళంతో సమర్పించవలెను. ఆవిధంగా చేసినచో యెందుకు జగత్పతి గాకుండును? కాన, సర్వయత్నములచేతనూ రథసప్తమి వ్రతమాచ రించవలెను. దానివలన భాస్కరానుగ్రహము గల్గి మహాతేజులు, బలపరాక్రమవంతులు అయి విపుల భోగముల ననుభవించి రాజ్యమును నిష్కంటకముగా చేసికొందురు. ఈ రథసప్తమి వ్రతమును చేసినచో పుత్రపౌత్రులను బడసి చివరగా సూర్యలోకము చేరుదురు. అక్కడ ఒక కల్పకాలముండి చక్రవర్తిగా జన్మించి - ఆ పదవి ననుభ వించును".

శ్రీకృష్ణుడు చెప్పుచున్నాడు:-

ఈవిధంగా ఆ ద్విజోత్తముడు సర్వవిషయములను చెప్పి తనదారిని తాను పోయెను. రాజు ఆబ్రాహ్మణ శ్రేష్ఠు డుపదేశించిన రీతిగా ఆచరించి సమస్త సౌఖ్యముల ననుభవించెను. ఈవిధముగా ఆరాజపుత్రులు చక్రవర్తిత్వమును పొందిరి. ఈ కథను భక్తితో యెవరు విందురో వారికి భానుడు సంతసించి మంచి ధనధాన్య సంపదల నిచ్చును. ఈవిధముగా బంగారుతో చేయబడిన సారథీ గుఱ్ఱాలతో గూడుకొనిన శ్రేష్ఠరథమును మాఘమాస సప్తమిరోజున యెవరు దానము చేయుదురో వారు చక్రవర్తిత్వమును పొందగలరు.

ఇతి రథసప్తమీ వ్రతకథా సంపూర్ణం

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శాంతి మంత్రములు

ఓం సహనావవతు సహనౌభునక్తు సహవీర్యం కరవావహై
తేజస్వినా వధీతమస్తు మా విద్విషావహై ॥

ఓం పూర్ణమద: పూర్ణమిదం పూర్ణాత్పూర్ణ ముదచ్యతే
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవా విశిష్యతే ॥

ఓం అసతోమా సద్గమయ
తమసోమా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతంగమయ ॥

ఓం శంనోమిత్ర: శంవరుణ: శంనోభవత్వర్యమా
శం న ఇంద్రోబృహస్పతి: శంనో విష్ణు రురుక్రమ: ॥
నమో బ్రహ్మణే నమస్తే వాయో త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మసి
త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి ఋతం వదిష్యామి,
సత్యం వదిష్యామి, తన్మామవతు, తద్వక్తార మవతు,
అవతు మాం, అవతు వక్తారమ్, ఓమ్ శాన్తి: శాన్తి: శాన్తి:

ఓం సర్వేషాం స్వస్తిర్భవతు ఓం సర్వేషాం శాన్తిర్భవతు
ఓం సర్వేషాం పూర్ణం భవతు ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తి:
స్వస్తి ప్రజాభ్యాం పరిపాలయన్తాం
న్యాయ్యేన మార్గేన మహీం మహీశాం
గోబ్రాహ్మణేభ్య శ్శుభమస్తు నిత్యం
లోకాస్సమస్తా స్సుఖినోభవన్తు ॥

ఓం సర్వేత్ర సుఖినస్సన్తు సర్వేసన్తు నిరామయా
సర్వేభద్రాణి పశ్యన్తు మాకశ్చిద్దు:ఖ మాప్నుయాత్ ॥

ఓం సర్వస్తరతు దుర్గాణి సర్వోభద్రాణి పశ్యతు
సర్వస్సద్బుద్ధి మాప్నోతు సర్వస్సర్వత్ర సన్దతు ॥

ఓం దుర్జన స్సజ్జనో భూయాత్ సజ్జన శ్శాంతి మాప్నుయాత్
శాంతో ముచ్యేత బంధేభ్యో ముక్తశ్చాన్యాన్విమోచయత్
కాలేవర్షతు పర్జన్య: పృథివీ సస్యశాలినీ
దేశోయం క్షోభరహితో బ్రాహ్మణాస్సంతు నిర్భయ: ॥

హరి: ఓం తత్సత్

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri